Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 225 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, శనివారం 13-09-2025 పేజీలు : 12 వెల : 2/-

## గోదావరి పుష్కరాలు-2027: ఇప్పటినుంచే

# ప్రభుత్వం ఫోకస్

- 'దక్షిణ కుంభమేళా'గా అభివర్ణిస్తూ కేంద్రానికి ప్రత్యేక ప్యాకేజీ ప్రతిపాదన
- తాత్కాలిక ఏర్పాట్లు కాకుండా శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని సీఎం ఆదేశం
- బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన
- కుంభమేళా నిర్వహణలో అనుభవమున్న కన్సల్టెంట్ల సేవలు తీసుకోవాలని నిర్ణయం



2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటినుంచే కార్యాచరణను ప్రారంభించింది. ఈ పుష్కరాలను 'దక్షిణ కుంభమేళా'గా పరిగణించి, భారీ ఏర్పాట్ల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని కోరాలని నిర్ణయించింది. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.పుష్కరాలు ప్రారంభం కావడానికి ఇంకా 22 నెలల సమయం ఉన్నప్పటికీ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దీర్ఘకాలిక ప్రణాళికతో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కేవలం తాత్కాలిక ఏర్పాట్లతో సరిపెట్టకుండా, భవిష్యత్తు అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణలో గోదావరి నది ప్రవహించే బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం వంటి ప్రధాన పుణ్యక్షేత్రాలకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారని, అందువల్ల ఈ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు.



## యూరియా వస్తోంది

హైదరాబాద్:రాష్ట్రానికి మరో నాలుగు రోజుల్లో 27,650 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. యూరియా సరఫరాలపై వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, డైరెక్టర్ గోపి, కమిషనరేట్ అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని రామగుండం ఎరువుల కర్మాగారం(ఆర్ఎఫ్సిఎల్) తిరిగి పునరుద్ధరించేలా మరోసారి కేంద్రాన్ని కోరాలని అధికారులను ఆదేశించారు. రా ష్ట్రంలోని రైతులకు అవసరమైన ఎరువుల సరఫరా నిరంతరంగా కొనసాగించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని మంత్రి తెలిపారు. బుధవారం ఒక్కరోజే పలురకాల కంపెనీల నుంచి 11, 930 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికిచేరుకుందన్నారు. గత రెండు రోజులుగా రాష్ట్రానికి 23000 మెట్రిక్ టన్నులు యూరియా వచ్చిందని, శనివారం వరకు సిఐఎల్, ఐపిఎల్, ఆర్సిఎఫ్, జిఎస్ఎఫ్సి, ఎస్పిఐసి కంపెనీల ద్వారా మరో 5,680 మెట్రిక్ టన్నులు రానున్నాయని మంత్రి వెల్లడించారు. దీంతో పాటు రాబోయే నాలుగు రోజుల్లో ఐఎఫ్ఎఫ్సివో, ఎంసిఎఫ్ఎల్, సిఐఎల్ కాకినాడ, ఎస్పిఐసి, క్రిబ్కోలతో పాటు కంపెనీల నుంచి 27,650 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి రానున్నదని మంత్రి వివరించారు. ప్రస్తు తం రాష్ట్రానికి వివిధ ఎరువుల కంపెనీల నుంచి 11 రేకులు రవాణాలో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ ఎరువులు మిర్యాలగూడ, కరీంనగర్, మంచిర్యాల, పెద్దపల్లి, ఆదిలాబాద్, తిమ్మాపూర్, వరంగల్, సనత్ నగర్ రైల్వే రేక్ పాయింట్లకు చేరుకుంటాయని, క్రమంగా జిల్లాలకు చేరుతాయని తెలిపారు. దీంతో పాటు 12 నుంచి 18వ తేదీ వరకు మరో 11 రేకులు రాకకు ప్రణాళిక సిద్ధం చేశామని మంత్రి వెల్లడించారు. రైతులకు ఎరువుల పంపిణీ అంతరాయం

మిగతా 2లో



## రాహుల్కు సిగ్గుందా?

హైదరాబాద్: తెలంగాణలో జరుగుతున్న ఎంఎల్ఏ చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సిగ్గుపడాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. 'ఇది రాహుల్ గాంధీ జాతీయ స్థాయిలో లేవనెత్తుతున్న ఓటు చోరీ కంటే దారుణమైన నేరం' అని పేర్కొన్నారు. ఇలాంటి అప్రజాస్వామిక, రాజ్యాంగ విరుద్ధమైన ప్రక్రియలో భాగస్వామి అయినందుకు రాహుల్ గాంధీకి సిగ్గుందా%ొ%? అని ప్రశ్నించారు. తెలంగాణలో కొనసాగుతున్న ఎంఎల్ఎల ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ అవలంబిస్తున్న విధానాలపై కెటిఆర్ ఎక్స్ వేదికగా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జాతీయ స్థాయిలో 'ఓటు చోరీ' గురించి నీతులు చెబుతున్న రాహుల్ గాంధీ, తెలంగాణలో జరుగుతున్న 'ఎంఎల్ఎల చోరీ' గురించి మాట్లాడకపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. బిఆర్ఎస్ టికెట్లపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంఎల్ఎలు, ఇప్పుడు తాము పార్టీ మారలేదంటూ చేస్తున్న వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు.ఇంత బహిరంగంగా, సిగ్గ లేకుండా జరుగుతున్న ఫిరాయింపు రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ భాగస్వామ్యాన్ని చూసి రాహుల్ గాంధీ సిగ్గుపడాలని విమర్శించారు. పార్టీ మారిన ప్రతి ఎంఎల్ఎను రాహుల్ గాంధీతో సహా అనేక మంది కాంగ్రెస్ నేతలు స్వయంగా కలిసి, వారితో దిగిన ఫోటోలను కెటిఆర్ ఎక్స్లో పోస్టు చేశారు. వీళ్ళను మీరు గుర్తుపట్టగలరా%ొ% అంటూ ఆ ఫోటోలను చూపిస్తూ రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ టికెట్ మీద గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎంఎల్ఎలు, ఇప్పుడు తాము కాంగ్రెస్లో చేరలేదని

మిగతా 2లో




## జిహెచ్ఎంసి, హైడ్రాకు హైకోర్టు నోటీసులు

ఓ స్థల వివాదంలో జిహెచ్ఎంసి, హైడ్రాకు హైకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. జూబ్లీహిల్స్ చెక్పోస్ట్ సమీపంలో సుమారు రూ. 100 కోట్ల విలువ చేసే రెండు వేల గజాల స్థలాన్ని ఇటీవల కాలంలో హైడ్రా స్వాధీనం చేసుకుంది. ఈ క్రమంలో సదరు స్థలం తనదేనంటూ సత్యనారాయణ అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ను హైకోర్టు ధర్మాసనం విచారించింది. జిహెచ్ఎంసి, హైడ్రా తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఆ స్థలం జిహెచ్ంఎసి, హైడ్రాకు చెందినదని కోర్టుకు తెలిపారు. వాదన విన్న ధర్మాసనం హైడ్రాకు, జిహెచ్ఎంసికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది.

## గిరిజన సంక్షేమ శాఖకు రూ.11 కోట్లు విడుదల



రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖలో వివిధ చెల్లింపుల కింద పెండింగ్లో ఉన్న బకాయిలు రూ.11 కోట్లు విడుదల చేశామని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్కుమార్ అన్నారు. ఈ ఏడాది జూలై, ఆగస్టు- నెలలకు గాను టీజీడబ్ల్యుఆర్ఈఐ సొసైటీకి చెందిన కాంట్రాక్టు, ఔట్సోర్స్, పార్ట్ టైట్కమ్ సిబ్బందికి, సబ్జెక్ట్ అసోసియేట్స్, హెడ్ఆఫీస్లో పనిచేస్తున్న సిబ్బందికి, అలాగే స్వీపింగ్, శానిటేషన్, కేటరింగ్ సేవలకు సంబంధించి రెమ్యునరేషన్, సర్వీస్ ఛార్జీలు కింద రూ.11.53 కోట్లు విడుదల చేశామని తెలిపారు. రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎస్సీ,

మిగతా 2లో



## నేపాల్ హింసాకాండలో 51కి చేరిన మృతుల సంఖ్య

## సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు బ్లాక్ లు దక్కని పరిస్థితి : భట్టి



హైదరాబాద్: కీలక ఖనిజాల వెలికితీతలో కూడా కేంద్రం సింగరేణి సంస్థకు అవకాశం కల్పించాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. గ్రీన్ ఎనర్జీలో కూడా సింగరేణి సంస్థ ప్రవేశించిందని, రాగి, బంగారం మైనింగ్ ఏ సంస్థ చేసినా.. సింగరేణికి 37.75 శాతం వాటా దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాయచూర్, దేవదుర్గ్ బెల్ట్ లో రాగి, బంగారం ఖనిజాల అన్వేషణలో, కర్ణాటకలో రాగి, బంగారం, మైనింగ్ గనుల తవ్వకాల వేలంలో సింగరేణి సంస్థ పాల్గొన్నదని భట్టి తెలియజేశారు. కీలక ఖనిజాల తవ్వకాల కోసం సింగరేణి గ్లోబల్ అనే పేరుతో

మిగతా 2లో

# గోదావరి పుష్కరాలు-2027: ఇప్పటినుంచే ప్రభుత్వం ఫోకస్

ు. రోజుకు రెండు లక్షలకు పైగా భక్తులు వచ్చినా తట్టుకునేలా రోడ్లు, పార్కింగ్, తాగునీరు, స్నానఘట్టాలు, వసతి వంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు.రాష్ట్రంలో గోదావరి నది సుమారు 560 కిలోమీటర్ల మేర ప్రవహిస్తుండగా, 74 ఘాట్లను పుష్కరాల కోసం సిద్ధం చేయాలని ప్రతిపాదించారు. ప్రతి ప్రధాన ఆలయం, ఘాట్ వద్ద క్షేత్రస్థాయిలో పర్యటించి, స్థానిక అధికారులు, ఆలయ కమిటీలతో చర్చించి సమగ్ర ప్రాజెక్టు నివేదికలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఇతర రాష్ట్రాల్లో కుంభమేళా, పుష్కరాల నిర్వహణలో అనుభవం ఉన్న కన్సల్టెంట్ల సేవలను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి సలహా ఇచ్చారు.

ఈ భారీ ఏర్పాట్ల కోసం స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి కూడా నిధులు సమీకరించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. పర్యాటక, నీటిపారుదల, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేసి పుష్కరాల నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# యూరియా వస్తోంది

లేకుండా ఉండేందుకు రైతు వేదికలలో సేల్ పాయింట్లు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను ఇప్పటికే ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఎరువులు రాగానే వాటిని వెంటనే రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.విత్తన రంగంలో పరస్పర సహకారంతో రైతులకు మేలు జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సీడ్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు వచ్చిన ఆఫ్రికన్ ప్రతినిధులు శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రం వ్యవసాయ రంగం, విత్తనోత్పత్తి రంగంలో సాధించిన ప్రగతిని వివరించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలను, విత్తనోత్పత్తి రంగంలో ప్రభుత్వం, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో సాధించిన విజయాలు మంత్రి వెల్లడించారు. దేశం అవసరాల కోసం రాష్ట్రం విత్తన హబ్‌గా రూపుదిద్దుకుందని, 60 శాతం విత్తనాలు రాష్ట్రం నుంచే వెళుతుందని మంత్రి పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంతో ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ఆఫ్రికన్ ప్రతినిధులకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో విత్తన రంగంలో సహకారాన్ని పెంపొందించుకోవాలని ఆఫ్రికన్ ప్రతినిధులు ఆకాంక్షించినట్లు మంత్రి తెలిపారు.

# రాహుల్‌కు సిగ్గుందా?

చెప్పడాన్ని ప్రశ్నించారు. 'అది కాంగ్రెస్ కండువా కాదు అని అంటున్నారు, మీరు దీన్ని ఒప్పుకుంటారా..?' అంటూ రాహుల్ గాంధీని నిలదీశారు. 'ఇది ఎంఎల్‌ఎల చోరీ కాకపోతే ఇంకేమిటి?' అంటూ రాహుల్ గాంధీపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఓటు చోరీ గురించి రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలకంటే, ఎంఎల్‌ఎల చోరీ కూడా చిన్న నేరం కాదని వ్యాఖ్యానించారు.తెలంగాణలో ఎమ్మెల్యే చోరీపై రాహుల్‌గాంధీ సిగ్గుపడాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుకాయిస్తున్న ఫిరాయింపుదారుల తీరుపై స్పందించాలని డిమాండ్ చేశారు. నిర్లజ్జగా ఫిరాయింపు రాజకీయాలు చే స్తూ ప్రజాస్వామ్యానికి కాంగ్రెస్ తలవంపులు తెస్తున్నందుకు రాహుల్ తలదించుకోవాలని విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్యంపై నమ్మకంటే పార్టీమారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణలోని చోటే భాయ్‌కి ఢిల్లీలోని బడే భాయ్ పహారా కాస్తున్నారని కేటీఆర్ ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ సీఎంకు చీమకుట్టకుండా బీజేపీ కాపాడుతున్నదని దుయ్యబట్టారు. ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నా రేవంత్‌రెడ్డి ఎన్ని స్కాంలకు పాల్పడ్డా బీజేపీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని దెప్పిపొడిచారు. గ్రూప్-1 అ వకతవకలపై ఆ పార్టీ స్పందించకపోవడమే నిదర్శనమని విమర్శించారు. పరీక్ష రద్దుచేయాలని హైకోర్టు ఆదేశించినా బీజేపీ రాష్ట్ర నేతలు నోర్లెందుకు తెరవడంలేదని నిలదీశారు. 'విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసి, నేరపూరిత నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్‌ను వెనకేసుకు రావడంలో ఆంతర్యమేమిటి? పరీక్షలు రద్దు చేయాలని నిరుద్యోగలోకం గగ్గోలు పెడుతుంటే మౌనమెందుకు?' అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ హయాంలో చీటికి మా టికీ సీబీఐ విచారణ చేయించాలని ఒంటికాలిపై లేచిన ఆపార్టీ నేతలు కాంగ్రెస్ స్కాంలపై ఎందుకు సీబీఐ విచారణ కోరడంలేదని నిలదీశారు. గ్రూప్-1 ఉదంతమే రేవంత్-బీజేపీల రహస్య మైత్రికి తాజా ఉదాహరణ అని వ్యాఖ్యానించారు.

## గిరిజన సంక్షేమ శాఖకు రూ.11 కోట్లు విడుదల

ఎస్టీ వెల్ఫేర్ ఉద్యోగులను విస్మరించిందని విమర్శించారు. ఉద్యోగుల, విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళగానే ఆయన నిధులు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలిపారు. 2025 ఏప్రిల్- నుంచి ఆగస్టు కాలానికి సబ్జెక్ట్ అసోసియేట్స్, సీనియర్ ఫ్యాకల్టీ, గేమ్స్ కోచ్‌ల జీతాల కోసం రూ.2.38 కోట్లు విడుదల చేశామని తెలిపారు. జూలై, ఆగస్టు-2025 నెలలకు గాను ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి రూ.0.22 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. జూలై-2025 వరకు స్వీపింగ్, శానిటేషన్, కేటరింగ్ సేవలకు రూ.1.04 కోట్లు సర్వీస్ ఛార్జీలుగా విడుదల చేశామని వివరించారు. జూలై, ఆగస్ట్ నెలలకు సంబంధించిన రూ.9 కోట్లను విడుదల చేశామని మంత్రి స్పష్టం చేశారు.18 నియోజకవర్గాలల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల రాష్ట్ర వ్యాప్తంగా 18 నియోజకవర్గాలల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం ప్రారంభమయ్యాయని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చెప్పారు. గత ప్రభుత్వానికి ప్రగతి భవన్ కట్టుకోవడానికి నిధులు ఉన్నాయి గానీ ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించలేదని అన్నారు. తమ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభించటం కాకుండా గ్రీన్ ఛాలెంజ్ ద్వారా నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. పాఠశాలలు, విద్యార్థుల పట్ల ప్రతిపక్షాలు రాజకీయం చేయకూడదని, సలహాలు, సూచనలు ఉంటే ఇవ్వాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో ఎప్పుడు భోజనం చేయలేదని అన్నారు. తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులతో కలిసి భోజనం చేశారని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ శాఖలకు నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరాం ఎస్సీ, ఎస్టీ శాఖలకు కేంద్రం నుంచి మరిన్ని నిధులు కేటాయించాలని, స్కాలర్షిప్‌ల్లో కేంద్రం వాటా పెంచాలని కేంద్రాన్ని కోరామని మంత్రి పేర్కొన్నారు. చదువుకుంటూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారి కోసం అశోక్ నగర్ ప్రాంతంలో నూతన ఎస్సీ హాస్టల్ ప్రారంభించాలనే ఆలోచన తమ ప్రభుత్వం చేస్తోందని చెప్పారు. హైదరాబాద్ నగరంలోని సిఎస్ఆర్ ఫండ్ తో సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని వివరించారు. గ్రూప్ 1 విషయంలో బట్ట కాల్చి మీద వేయడం కాదని,.ఆధారాలు ఉంటే నిరూపించి బయటపెట్టాలని హితవు పలికారు. అనవసరంగా ప్రభుత్వంపై ఆరోపణలు చేసే వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. షేక్ పేట, ధర్మపురిల్లో రూ.24 లక్షలతో మోడ్రన్ కిచెన్లను పైలట్ ప్రాజెక్టు కింద చేపడుతున్నామని చెప్పారు.

# ఆయేషా మీరా హత్య కేసులో కీలక మలుపు

2007లో విజయవాడలో జరిగిన బి ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసు కీలక మలుపు తిరిగింది. ఈ కేసును సుదీర్ఘంగా పలుమార్లు పోలీసులతో పాటు సిబిఐ కూడా విచారించాయి. నిర్దోషిగా విడుదలైన సత్యంబాబుపై 376, 302 సెక్షన్ల నమోదుకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే తెలపాలని సిబిఐ కోర్టు అయేషా తల్లిదండ్రులు బాషా, సంషేద బేగంకు శుక్రవారం నోటీసులు ఇచ్చింది. సిబిఐ దర్యాప్తు పూర్తి చేసి నివేదికను కోర్టుకు సమర్పించడంతో ఈ మేరకు నోటీసులు జారీ చేసింది. అయేషా మీరా హత్య జరిగి 18 ఏళ్లు గడిచిపోతున్నా అసలు నిందితులు ఎవరో తేల్చడంలో పోలీసులు, సిబిఐ కూడా విఫలమయ్యాయి. ఇంకా చెప్పాలంటే అసలు నిందితుల్ని వదిలేసి అమాయకుల్ని అరెస్టు చేసి ఆ తర్వాత కోర్టు ఆదేశాలతో వదిలేసిన సందర్భాలున్నాయి. ఇలా గతంలో ఆమెను రేప్, హత్య చేశాడని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన అనుమానితుడు సత్యంబాబుపై సెక్షన్ 376, సెక్షన్ 302 కింద అభియోగాల నమోదుకు సంబం ధించి ఇప్పుడు తల్లితండ్రుల అభిప్రాయం తెలుసుకోవాలని సిబిఐ కోర్టు నిర్ణయించింది. దీంతో ఆయేషా మీరా తల్లితండ్రులు షంషాద్ బేగం, ఇక్బాల్ బాషాకు విజయవాడ సిబిఐ కోర్టు ఈనెల 19న విచారణకు హాజరు కావాలని నోటీసులు పంపింది. దీంతో వారు 19న కోర్టుకు హాజరై సత్యంబాబు విషయంలో ఏం చెప్పబోతున్నారనేది కీలకంగా మారింది. గతంలో అసలు నిందితుల్ని వదిలేసి సత్యంబాబును



అక్రమంగా అరెస్టు చేశారంటూ ఆయేషా మీరా తల్లితండ్రులు ఆరోపించారు. ఆ తర్వాత ప్రజాసంఘాలు కోర్టును ఆశ్రయించడంతో విచారణ జరిపి సత్యంబాబును విడుదల చేశారు. ఆ తర్వాత సిబిఐ ఈ కేసులో మరోసారి దర్యాప్తు చేపట్టింది. అలాగే ఖననం చేసిన ఆమె మృతదేహాన్ని కూడా మరోసారి బయటికి తీసి రీపోస్టు మార్టం నిర్వహించింది. అయినా వాస్తవాలు వెలుగు చూడలేదు. ఈ కేసులో సిబిఐ నిర్లక్ష్యంపై ఆయేషా మీరా తల్లితంద్రు లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లోని పలువురు రాజకీయ నేతల్ని, అధికారుల్ని కలిసి వినతులు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది.ఈ నేపథ్యం లో ఇప్పుడు ఉన్నట్లుండి విజయవాడ సిబిఐ కోర్టు తల్లితండ్రులకు ఇచ్చిన నోటీసులు, అందులోనూ సత్యంబాబుపై అభియోగాలపై కావడం సంచలనం రేపుతోంది. 2007 డిసెంబర్ 27న విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంలోని హాస్టల్‌లో 17-19 ఏళ్ల ఆయేషా మీరాని అత్యా చారం చేసి హత్య చేశారు. పిడతల సత్యంబాబును నిందితుడిగా గుర్తించి 2010లో కోర్టు జీవిత ఖైదు విధించారు. కానీ 2017లో హైకోర్టు అతన్ని నిర్దోషిగా విడుదల చేసింది. 2018లో హైకోర్టు ఆదేశాలతో సిబిఐకి కేసు అప్పగించారు. 2018 నుంచి 7 ఏళ్ల పాటు దర్యాప్తు చేసిన సిబిఐ, జూన్ 2025లో తుది నివేదికను హైకోర్టు సూచనలతో విజయవాడ సిబిఐ స్పెషల్ కోర్టుకు సమర్పించింది.

260 మంది సాక్షులను విచారించారు. సత్యంబాబు స్వగ్రామంలో అతన్ని ప్రశ్నించారు. ఆయేషా మృతదేహాన్ని ఖననం చేసి రీ-పోస్ట్ మార్టం, డీఎన్‌ఏ టెస్టులు చేశారు. మొదటి దర్యాప్తు లో ఆధారాల ట్యాంపరింగ్‌పై 50 పోలీసులు, సాక్షులను ప్రశ్నించారు.సిబిఐ నివేదికలో అసలు దోషులు ఎవరు? అన్నది నివేదిక ఇంకా పూర్తిగా బయటకు రాలేదు. కోర్టుకు సీల్డ్ కవర్‌లో సమర్పించారు. అయితే కోర్టు తాజాగా సత్యంబాబుపై సెక్షన్లు 376, 302 కింద అభియోగాలు నమో దు చేయాలని సిబిఐ సూచించినట్టు, దానికి అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోర్టు అడిగింది. తల్లిదండ్రులు సెప్టెంబర్ 19న కోర్టులో హాజరు కావాల్సి ఉంది.

# చెరువుల్లోకి చేప పిల్లలు రెడీ

రాష్ట్రంలో ఉచిత చేపపిల్లల పంపిణీ పథకం కింద చెరువుల్లో చేపపిల్లల టెండర్లను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. 28 జిల్లాలకు శుక్రవారం టెండర్లు ఖరారు అయ్యాయి. నాలుగు జిల్లాల్లో టెండర్లు రాలేదు. హైదరాబాద్ జిల్లాలో చెరువులు లేకపోవడంతో టెండర్ నోటిఫికేషన్ ఇవ్వలేదు. టెండర్లు దాఖలు కాని జిల్లాలు కామారెడ్డి, కరీంనగర్, మెదక్, నిర్మల్ ఉన్నాయి. ఈ జిల్లాల విషయంలో అధికారులు తదుపరి నిర్ణయం తీసుకోనున్నారు. శుక్రవారం ఖరారైన 28 జిల్లాల టెండర్ల ప్రక్రియ పూర్తి అయినందున ఎంపికైన కాంట్రాక్టు ఏజెన్సీలను అధికారులు తనిఖీలు నిర్వహించనున్నారు. ఎంపికైన ఏజెన్సీ వద్ద ఉన్న చేపపిల్లల సామర్థం, సరఫరా చేసేందుకు అనుసరించాల్సిన మార్గాలను అధికారులు పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందిజేస్తారు.రాష్ట్రంలో ప్రస్తుతం 6,152 మత్స్య సహకార సొసైటీలు ఉండగా, ఆయా మత్స్య సహకార సొసైటీల్లో దాదాపు 4.25 లక్షల మంది గంగపుత్రులు, బెస్తలు, గూడ్ల, ముదిరాజ్‌లు, మత్యకార్మికులు సభ్యులుగా ఉన్నారు. హైదరాబాద్ మినహా 32



జిల్లాల పరిధిలో దాదాపు 26వేలకు పైగా జలాశయాల్లో సుమారు 84 కోట్ల చేపపిల్లలను ఉచితంగా పంపిణీ చేసేందుకు వీలుగా ఈ ఏడాది చేపపిల్లల సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.122.22 కోట్లు కేటాయించింది. మత్స్యశాఖ అధికారులు జిల్లాల వారీగా ఆన్ లైన్ టెండర్లను పిలిచారు.గత తొమ్మిది సంవత్సరాలుగా చెరువుల్లో ఉచిత చేప పిల్లల పథకం కొనసాగుతోంది. అయితే గత రెండేళ్లుగా చేపపిల్లలు సరఫరాలో అక్రమాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణల నేపథ్యంలో చేపపిల్లలను సరఫరా చేసిన ఏజెన్సీలకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు నిలిపివేసింది. ఇందుకు కారణాలు లేకపోలేదు. చేప పిల్లలు సరఫరా చేసిన కొందరు కాంట్రాక్టర్లు హైకోర్టు నుంచి ఆదేశాలు తీసుకురావడంతో వారికి బిల్లులు ఇచ్చినట్లు సమాచారం. వాస్తవానికి గత ప్రభుత్వంలో చేపపిల్లల కొనుగోలు ప్రక్రియకు అనుసరించిన విధానాలు, చేప పిల్లల సైజు వివరాలు, సరఫరా చేసిన చేప పిల్లల సంఖ్యా వివరాలకు పొంతన లేకపోవడంతో అక్రమాలు చోటుచేసుకున్నాయని కొత్తగా వచ్చిన ప్రభుత్వం కూడా ఒక నిర్ణయానికి వచ్చింది.

## సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు బ్లాక్ లు దక్కని పరిస్థితి : భట్టి

వెళ్తుందని, దేశంలో జరుగుతున్న బొగ్గు గనుల వేలంతో కొన్నాళ్లుగా సింగరేణి పాల్గొనడం లేదని చెప్పారు.సింగరేణి సంస్థ వేలంలో ఎందుకు పాల్గొనడం లేదో తాము పరిశీలించామని అన్నారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్ లు ప్రైవేటు వ్యక్తులకు వెళ్తాయని, సింగరేణి సంస్థకు అదనంగా రావాల్సిన బొగ్గు బ్లాక్ లు దక్కడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. కొత్త బ్లాక్ లు కేటాయించకపోవడంతో సింగరేణి సంస్థ ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు బ్లాక్ లు దక్కని పరిస్థితి వస్తోందని, కొత్త బ్లాక్ లు రాకుంటే సింగరేణి మూసి వేయాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. సింగరేణికి కొత్త బ్లాక్ లు రాకపోవడంతో ఆ సంస్థతో పాటు రాష్ట్రానికి నష్టం అని హెచ్చరించారు. వేలం ద్వారా పొందే రాయల్టీ ఆ రాష్ట్రాలకే చెందుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## నేపాల్ హింసాకాండలో 51కి చేరిన మృతుల సంఖ్య

నేపాల్‌లో ఇటీవలి జెన్ జడ్ ఉద్యమంలో చెలరేగిన హింసాకాండలో మృతుల సంఖ్య 51కి చేరుకుంది. మృతులలో కొందరు మంటలలో చిక్కుకుని సజీవ దహనం చెందారు. ఉత్తర ప్రదేశ్‌లోని గజియాబాద్ నివాసి 57 సంవత్సరాల మహిళ రాజేష్ గోలా ఖాట్మండులోని హ్యాత్ రిజెన్సీ హోటల్‌లో బస చేసిన దశలో మృతి చెందారు.ఆమె వివరాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. ఎక్కువ మంది యాత్రికులు ఉంటున్న ఈ హోటల్‌కు నిరసనకారులు నిప్పుపెట్టారు. బయటపడే ఆమె నాలుగో అంతస్తు నుంచి కిందికి దూకే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడి మృతి చెందారు. భర్త రాంవీర్ సింగ్ గోలాతో కలిసి ఆమె నేపాల్ పర్యటనకు వెళ్లారు. ఈ నెల 7వ తేదీన హోటల్‌లో ఉండగా దుర్ఘటన జరిగింది. తగులబడుతున్న హోటల్ గదుల్లో నుంచి టూరిస్టులను బయటకు తీసుకువచ్చేందుకు సిబ్బంది యత్నించింది.పై అంతస్తుల్లోని వారు కిటికీల నుంచి కిందికి దూకేందుకు పరుపులు అమర్చారు. ఈ క్రమంలో భర్త సురక్షితంగానే బయటపడ్డా, ఈ మహిళ తీవ్రగాయాలతో తరువాత చనిపోయారు. తల్లి మరణంపై కుమారుడు విశాల్ ఆవేదనతో స్పందించారు. మంటలు చెలరేగిన దశలో తల్లి తండ్రి ఒకరికొకరు దూరం అయ్యారని, తన తండ్రితో కలిసి ఉండి ఉంటే ఆమె సురక్షితంగా బతికేదేమో అని తెలిపారు. నేపాల్ హింసాకాండలో మృతుల సంఖ్య ఇతర వివరాలను ఖాట్మండూ సీనియర్ పోలీసు అధికారి రమేష్ థాపా , నేపాల్ పోలీసు వర్గాల అధికార ప్రతినిధి హోదాలో విలేకరులకు తెలిపారు. భారతీయ మహిళ కూడా మృతుల్లో ఉన్నారని నిర్ధారించారు. స్థానిక త్రిభువన్ యూనివర్శిటీ సంబంధిత ఆసుపత్రిలో కనీసం 36 భౌతిక కాయాలను భద్రపరిచి ఉంచారు.పోస్టు మార్టం తరువాత బంధువులకు అప్పగిస్తారని పోలీసు అధికారి తెలిపారు. మృతులలో ముగ్గురు పోలీసులు ఇతరులు నేపాల్ పౌరులు ఉన్నారు. సోమవారం జెన్ జడ్ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలు పార్లమెంట్ భవనం వెలుపల ఉధృతస్థాయిలో జరిగాయి. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు జరిపిన కాల్పుల్లో 19 మంది మృతి చెందారని, వీరిలో ఎక్కువ మంది విద్యార్థులే అని పోలీసు అధికార ప్రతినిధి చెప్పారు.

## 15 నుంచి వృత్తి విద్యా కాలేజీలు నిరవధిక బంద్




రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కానందుకు నిరసనగా ఈ నెల 15 నుంచి వృత్తి విద్యా కళాశాలల నిరవధిక బంద్ చేస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్(ఫతి) ప్రకటించింది. ఇంజినీర్స్ డే సందర్భంగా ఈ నెల 15 నుంచి ఇంజనీరింగ్ సహా ఫార్మసీ, ఎంబిఎ, ఎంసిఎ, నర్సింగ్, బి.ఇడి తదితర 200 కళాశాలలు బంద్‌లో పాల్గొంటాయని ఫెడరేషన్ చైర్మన్ రమేష్ వెల్లడించారు. ఈ కాలేజీల్లో సుమారు 10 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో సిబ్బందికి వేతనాలు కూడా చెల్లించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వృత్తి కాలేజీల బంద్‌పై శుక్రవారం ఫెడరేషన్ నాయకులు రమేష్, కృష్ణారావు, సునీల్‌కుమార్, రాందాస్ తదితరులు ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్‌కు వినతిపత్రం అందజేశారు.పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఇప్పటికే అనేక విజ్ఞప్తులు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో అనివార్య పరిస్థితుల్లో బంద్ పాటించాలని నిర్ణయించామని ఫెడరేషన్ నాయకులు తెలిపారు.ఈనెల 30లోగా పెండింగ్‌లో ఉన్న రూ. 10 వేల కోట్ల బకాయిలు విడుదల చేస్తే, దసరా తర్వాత యథావిధిగా కాలేజీలు కొనసాగుతాయని, లేనిపక్షంలో నిరవధిక బంద్ కొనసాగిస్తామని హెచ్చరించారు. అయితే రూ.1200 కోట్లకు ఇప్పటికే టోకన్లు విడుదలయ్యాయని, వెంటనే ఆ మొత్తాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దసరా పండుగకు కూడా తమ సిబ్బందికి వేతనాలు ఇవ్వలేని దీనస్థితిలో ఉన్నామని, దాంతో సిబ్బంది నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నామని వాపోయారు. తమ పరిస్థితిని అర్థం చేసుకుని ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

## టేకాఫ్ సమయంలో ఊడిన చక్రం




గుజరాత్ లోని కాండ్లా విమానాశ్రయం నుంచి శుక్రవారం నాడు ముంబైకి వెళ్తున్న స్పేస్ జెట్ విమానం టేకాఫ్ సమయంలో ఒక చక్రం ఊడిపోయింది. అయితే, పైలెట్ లు విమానం ముంబై చేరిన తర్వాత సురక్షితంగా విమానాన్ని ల్యాండింగ్ చేశారు. దీంతో ప్రయాణికులకు పెద్ద ప్రమాదం తప్పింది. విమానంలోని ఒక ప్రయాణీకుడు చక్రం ఊడిపోతున్న వీడియోను చిత్రీ కరించాడు. విమానం చక్రం పడిపోయిందని, అతడు పదేపదే చెప్పడం వీడియోలో విన్పించింది. క్యూ 400 టర్బోప్రాప్ విమానం టేకాఫ్ అయిన తర్వాత రన్ వే పై దాని బయటచక్రం కన్పించినట్లు ఎయిర్ లైన్స్ తెలిపింది. కాండ్లాలో టేకాఫ్, ముంబైలో ల్యాండింగ్ రెండూ సురక్షితంగా జరిగాయి. ముందు జాగ్రత్తగా, ముంబై విమానాశ్రయంలో తాత్కాలిక అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. విమానం టేకాఫ్ సమయంలో చక్రం ఊడిపోయిన విషయం తెలిసి ఆందోళన చెందిన ప్రయాణీకులు సురక్షితంగా ముంబైలో ల్యాండ్ కావడంతో అమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నారు.

## రాష్ట్రంలో రెండు రోజుల పాటు అతిభారీ వర్షాలు

బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనంకు తోడు అల్పపీడన ప్రబావంతో రాష్ట్రంలో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ క్రమంలో శనివారం రాష్ట్రంలో నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్క భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

## ఈనెల 14న సంగారెడ్డి జిల్లా షూటింగ్ బాల్ సెలక్షన్స్



సత్యమేవజయతేబిసంగారెడ్డిఈనెల 14న సంగారెడ్డి జిల్లా షూటింగ్ బాల్ క్రీడల ఎంపిక నారాయణఖేడ్ ఈ తక్షిల పాఠశాల మైదానంలో జరగనున్నట్టు సంగారెడ్డి షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి రమేష్ గారు తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులు ఏప్రిల్ 2006 తర్వాత జన్మించిన వారు అర్హులు అని తెలిపారు. సెలక్షన్ సెలక్షన్స్ కి వచ్చేటప్పుడు తప్పనిసరిగా. ఆధార్ కార్డ్ తమ వెంట తీసుకురావాలని ఒక ప్రకటనలో తెలిపారు .

## రైతులెవరు యూరియా కోసం ఆందోళన చెందవద్దు.

## మండల వ్యవసాయ శాఖ అధికారి జయశంకర్.



సత్యమేవ జయతే మోమిన్ పేట్: రైతులు యూరియా దొరకలేదని ఆందోళన చెందొద్దు అని ప్రతి రైతుకు యూరియా అదేవిధంగా చూస్తామని మండల వ్యవసాయ అధికారి జయశంకర్ అన్నారు. శుక్రవారం మోమిన్ పేట్ మండల పరిధిలోని మేక వనంపల్లి గ్రామం, మోమిన్ పేట్ సొసైటీలో నిలువ ఉంచిన యూరియా బస్తాల నిల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులెవరు యూరియా విషయంలో ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి జయశంకర్ అన్నారు. రైతులందరికీ అవసరమైన యూరియాను సొసైటీలతోపాటు, ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులలో కూడా నిలువలు ఉంచామని అవసరమైన రైతులు భూమి పాసుబుక్. ఆధార్ కార్డు జిరాక్సులు తీసుకువచ్చి యూరియా బస్తాలు తీసుకుని వెళ్లాలని ఆయన సూచించారు మేకవనంపల్లిలో 150 సంచులు యూరియా, మోమిన్ పేట్ లో 100 సంచుల యూరియా, అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. అవసరమైతే మరి రెండు లారీల యూరియాను తీసుకువచ్చి రైతులకు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ఎవరు కూడా రైతులు యూరియా దొరకడం లేదని ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో బాలకృష్ణ. శేఖర్. ఏఈవోలు పెంటయ్య. చంద్రిక. సిబ్బంది యాదయ్య. రమేష్, కృష్ణ రైతులు పాల్గొన్నారు.

## ఏచూరి ఆశయాలతో దేశంలో యువత కులమతాలకు అతీతంగా పోరాడాలి

## ఏచూరి స్ఫూర్తి తో యువత విద్యా వైద్యం కోసం పోరాడాలి



సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా సందర్భంగా-రాయణఖేడ్ సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ప్రపంచంలో కమ్యూనిజం వేగంగా విస్తరిస్తుందని ఇతర దేశాల్లో ప్రజలు కమ్యూనిస్టు వైపు అడుగు లేస్తూ పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు మనదేశంలో కూడా భవిష్యత్ మొత్తం మనదేనని పేర్కొన్నారు కావున ప్రజలపై ప్రభుత్వాలు వేస్తున్న భారం రాబోయే రోజుల్లో యువత జీవిత పరిణామాలు ఏంటని ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని అప్పుడే దేశం మారుతుందని అదే యువత నుండే ప్రారంభం కావాలని అన్నారు ఈ దేశంలో యువత దేశంలో పెరుగుతున్న కుల, మత రాజకీయాలపై పోరాడాల్సిన అవసరముందన్నారు. కుల మతాలు ఏ ఒక్కరికి తిండి పెట్టవని కష్టపడితేనే తిండి దొరుకుతుందని కాబట్టి ముందుకు పోవాలి తప్ప కుల మతంతో కాదని అన్నారు ఈ దేశంలో యువత విద్య వైద్యంపై పోరాటాలు చేయాలని ఈ రోజుల్లో విద్యా వైద్యం లక్షల్లో కూడుకున్నది అది అందరికీ సమానంగా అందుతే ప్రజల బతుకులు మారుతాయని సంపాదించింది విద్య వైద్యానికే ఖర్చు చేస్తున్నారని కాబట్టి విద్యా వైద్యం ఉచితంగా ప్రభుత్వాలు ఇవ్వాలిందే అంటు ఏచూరి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతూ ఆయన ఆశల కోసం దేశ భవిష్యత్తు కోసం పాటు పాడాలని అన్నారుఈ కార్యాక్రమంలో పార్టీ శ్రేణులు సంతోష్ కాన్షిరాం రాఘు స్వారాజ్ చింటు ఆశోక్ తదితరులు పాల్గొన్నారు

## వర్షాకాలంలో వైరల్‌బిఇన్ఫెక్షన్స్‌రాకుండా పిల్లల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు





వాతావరణంతడిగా మారిపోయింది. చినుకుల మాటున చింత కూడా దాగి ఉందని తెలుసుకుంటే మంచిది.ఒక వారం రోజుల నుంచి వాతావరణ పరిస్థితి ఒక్క సారిగా మారిపోయింది, ఇలా ఒక సీజన్ నుంచి మరో సీజన్‌లోకి ప్రవేశించే ముందు రకరకాల ఇన్‌ఫెక్షన్లు దాడిచేస్తాయి, చల్లగా ఉన్న వాతావరణం వైరస్‌ల పెరుగుదలకు అనుకూలంగా ఉంటుంది. అందువల్ల ఈ సీజన్‌లో వైరల్ ఇన్‌ఫెక్షన్లు, జ్వరాల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ప్రతి పదిమందిలో ముగ్గురు- నలుగురికి జలుబు, ఇద్దరు-ముగ్గురికి జ్వరంతో కూడిన వైరల్ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి.

**వైరల్‌ఫీవర్‌అంటేఏమిటి ?**

వైరల్ జ్వరాలు అకస్మాత్తుగా సోకుతాయి. తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఒక్కోసారి 102 డిగ్రీల జ్వరం ఉంటుంది. జ్వరం 102 డిగ్రీల కంటే ఎక్కువగా ఉండొచ్చు. తీవ్రమైన తలనొప్పి, ఒళ్లు నొప్పుల మధ్య రోగి నిస్సత్తువగా మారిపోతారు. కొందరిలో ఒంటిమీద దద్దుర్లు, వాంతులు, ఉదుడూ విరేచనాలూ కనిపిస్తాయి. కొందరిలో జలుబు వంటి లక్షణాలేవీ లేకుండానే జ్వరాలు వేధిస్తుంటాయి. సాధారణంగా వీటిని 'విష జ్వరాలు" అంటారు. వాటంతట అవే తగ్గిపోయే సాధారణ వైరల్ జ్వరాలూ కూడా కొన్నిఉంటాయి. అలాగే తప్పనిసరిగా చికిత్స తీసుకోవల్సిన మలేరియా, డెంగీ, చికున్ గున్యా వంటివీ వైరల్ ఫీవర్ క్రిందికే వస్తాయి.వివరాలు కు లింక్స్ లో చూదాలి

**వైరల్‌ఫీవర్స్‌ఎందుకువస్తాయి ?**

వైరల్ ఫీవర్ గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. కొన్నిసార్లు శ్వాసనాళాల ద్వారా కూడా వ్యాపిస్తుంది. కలుషిత నీరు, ఆహారం తీసుకున్నప్పుడు కూడా వైరల్ ఫీవర్స్ విజృంభిస్తాయి. చల్లదనం తీవ్రత పెరగడం వల్ల రక్తనాళాలు కుంచించుకుపోతాయి . దీంతో రక్తసరఫరా నెమ్మదిస్తుంది. రక్తంలో ఉండే తెల్లరక్త కణాల సంఖ్య క్రమంగా తగ్గడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. ఈ ఇన్‌ఫెక్షన్లు, జ్వరాలు, పిల్లల్లో చాలా త్వరగా వ్యాప్తి చెందుతాయి. జన సముదాయం ఎక్కువగా ఉన్నచోట వైరస్ ఎక్కువగా లను ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే జ్వరాలు పిల్లల్లో త్వరగా వ్యాప్తి చెందుతాయి.

**వైరల్‌ఫీవర్‌లక్షణాలుఏమిటి ?**

వైరల్ ఫీవర్ సోకితే ఒళ్లు నొప్పులు, జ్వరం, నీరసం,నిస్సత్తువ, స్కిన్ రాషెస్, వికారం, తలనొప్పి, ఆకలి మందగించడం, గొంతునొప్పి, ముక్కు కారడం,దగ్గు, గొంతు నొప్పి, ఉదరంలో నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. లక్షణాల తీవ్రత తగ్గడానికి వ్యాధి నుంచి ఉపశమనం కలగడానికి మాత్రమే మందులు ఉపకరిస్తాయి.

**వైరల్‌ఫీవర్‌ప్రభావాలుఏమిటి ?**

శరీరంలోని కణాల మీద వైరస్ ఎటాక్ అవుతుంది. చాలా వరకు వైరల్ ఫీవర్ వల్ల శరీరం పైభాగం ఎక్కువగా ప్రభావితం అవుతుంది. ముఖ్యంగా శ్వాస వ్యవస్థ మీద ప్రభావం చూపుతుంది. వైరస్ చాలా పవర్ ఫుల్ గ ఉంటె నరాల మీద ప్రభావితం చేస్తుంది. దానితో వివిధ రకాలుగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది . పేషెంట్ బలహీనంగా మారిపోతారు. ఆహారం పూర్తిగా తీసుకోలేరు.

**రోగనిరోధకశక్తినిపెంచుకోవడంఎలా ?**

వ్యాధి నిరోధక శక్తిని మెరుగ్గా ఉంచడంలో మనం తీసుకునే ఆహారం కూడా ఎంతో ఉపయోగపడుతుంది. పిల్లలకు చాయ్, బిస్కెట్, సమోసా వంటివి అలవాటు చేయొద్దు. స్నాక్స్ బదులుగా పండ్లు తినిపిస్తే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.నిమ్మ, నారింజ వంటి సిట్రస్ జాతి ఫలాలను ఇవ్వడం వల్ల ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు

**ఆలివ్‌ఆయిల్**

పిల్లలలో అయినా, పెద్దలలో అయినా శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటం వలన జ్వరం ఉంటుంది. ఆ ఉష్ణోగ్రతను తగ్గించడానికి ఆలివ్ ఆయిల్ ను శరీరానికి రాసి మసాజ్ చేయాలి. కాటన్ దుస్తులు మరియు పలుచటి వస్త్రం కప్పి పడుకోబెట్టాలి. రెండేళ్లలోపు పిల్లలకు ఈ విధంగా చేయవచ్చు.

**తడిసొక్స్‌లతోచిట్కావైద్యం**

సాధారణం జ్వరం అయితే ఒకటి లేదా రెండు రోజుల్లో తగ్గిపోతుంది. శరీర వేడి తగ్గడానికి కాటన్ సాక్స్ తీసుకుని చల్లని నీటిలో ఉంచి పాదాలకు తొడిగి విశ్రాంతి తీసుకోవడం వలన శరీర వేడి తగ్గుతుంది. సాక్స్ ఆరిన తర్వాత మళ్ళీ వేస్తూ ఉండాలి. కలబందలబిరసం కలబంద రసం లేదా జామ ఆకు నుండి తీసిన రసం తల నుదుటిపై రాయడం వలన శరీరవేడి తగ్గుతుంది వేడినీటితో స్నానం.గోరువెచ్చని నీటితో స్నానం చేయించడం ద్వాదీ ఉష్ణోగ్రత కంట్రోల్ లో ఉంటుంది. ఫలితంగా జ్వరం వెంటనే తగ్గుతుంది.తల మెడ భాగంలో ఒక పలుచటి వస్త్రాన్ని తీసుకుని నీటిలో తడిపి తల, మెడ భాగంలో వేయడం వలన శరీరా ఉష్ణోగ్రత తగ్గుతుంది. ఆరిన తర్వాత మళ్ళీ వేయడం చేయాలి.

**వానాకాలంలో పిల్లలకు వచ్చేజబ్బులనుఇంట్లోనేనయంచేసే ఆయుర్వేద నవీన్‌సలహాలు**

జ్వరానికి మనం ఇంటి వైద్యం ద్వారా ఎలా తగ్గించుకోవచ్చో చూసాము కదా, అలాగే, వానాకాలం లో వేరే సాధారణ జబ్బుల బారి నుండి ఎలా బయట పడగలమో తెలుసుకుందాం ఇప్పుడు. వానా కాలం వచ్చేసింది. వానలు పేదలకు చిన్నలకి, చల్లదనాన్ని సంతోషాన్ని పంచుతాయి. వానల చిరు జల్లుల్లో తడిచి ఆనందాన్ని పొందాలని అందరికి ఉంటుంది. కానీ వర్షాలు వీటన్నిటితో పాటు క్రిములను, ఇన్ఫెక్షన్స్ ను, జబ్బులను కూడా మోసుకొస్తాయి. పిల్లలు వీటి బారిన ఎక్కువగా పడుతుంటారు. ఎంత కాపాడుకున్నా రోగాలు తప్పకుండా వస్తాయి. ఆ వానా కాలం రోగాలను నయం చేసే ఆయుర్వేద నవీన్ సలహాలు

**దగ్గుజలుబు జ్వరం**

వాన కాలంలో గాలిలో ఉండే ఇన్ఫ్లుఎంజా వైరస్ ఈ జబ్బులకు కారణం. ఇది గాలి ద్వారా వ్యాపిస్తుంది. ఇతరులకు కూడా అంటుకుంటుంది. పసి పిల్లలకు ఎక్కువగా వస్తుంది. అల్లం రసం, గోరు వెచ్చని నీరు, ఒక్క చెంచా తేనే , బాగా కలిపి రోజులో అప్పుడప్పుడు ఇస్తూ ఉంటే త్వరగా ఉపసమనం లభిస్తుంది.

**విరేచనాలు**

తాగే నీటి ద్వారా వైరస్, బాక్టీరియా కడుపులోకి చేరడం విరేచనాలు అవ్వడానికి కారణం. అవి జీర్ణ వ్యవస్థను మందగింప చేస్తాయి. పిల్లలు కడుపునొప్పి, వాంతులు, డీహైడ్రాషన్, విరేచనాలతో బాధపడతారు. నిమ్మ రసం, దానిమ్మ రసం వాడటం వలన విరేచనాలు తగ్గును . దానిమ్మ పూర్తిగా కడుపునొప్పిని, విరేచనాలను తగ్గిస్తుంది. 6 నెలల లోపు పిల్లలకు గింజలు పెట్టకూడదు . గొంతులో అడ్డు పడే ప్రమాదం ఉంటుంది .

**కళ్ళకలక**

వర్షా కాలంలో ఎక్కువగా ఉండే బాక్టీరియా, వైరస్ కళ్ళ కలకకు కారణం. ఏది వచ్చినప్పుడు, పిల్లల కళ్ళు ఎర్రగా మారిపోతాయి, కంటి నుండి పుసి కారుతుంటుంది. ఉప్పు నీళ్ళతో కడగడం. కళ్ళ కలకకు ఇదే ఉత్తమమైన వైద్యం. వేడి నీళ్లలో కళ్ళు ఉప్పును కలిపి, దానితో పిల్లల కళ్ళను కడగాలి.

**డెంగ్యూ**

డెంగ్యూ జ్వరం ఏడెస్ అనే దోమ ద్వారా వ్యాపిస్తుంది. ఈ రకం దోమలు వానా కాలంలో ఎక్కువగా వస్తాయి. వీలున్నంత వరకు వీటి బారిన పడకుండా పిల్లలను కాపాడుకోవడం మంచిది. తులసి ఆకులను నీళ్ళలో వేసి కాసేపు మరగనివాలి . ఈ నీటిని పిల్లలకు ఇస్తూ ఉండాలి. అంతే కాకుండా ఆకులను పిల్లల చేత నమిలించాలి

**చర్మవ్యాధులు**

వానా కాలంలో అధికంగా వ్యాపించే క్రిములు, పిల్లలకు ఇన్ఫెక్షన్ లు కలిగించి, చర్మ వ్యాధులకు కారణమవుతాయి.

పసుపు, వేపాకు పేస్ట్ వాడడం వలన చర్మ వ్యాధులు రాకుండా ఉంటాయి. వేపాకులో ఎన్నో వైద్య గుణాలు ఉంటాయి. పసుపు వేపాకు కలిపిన పేస్ట్ ను ఇన్ఫెక్షన్ వచ్చిన ప్రాంతంలో పూయడం వలన వెంటనే ఉపసమనం లభించును.

ఇలా చిన్న చిన్న చిట్కాలు ఇప్పటివి కాదు. తరతరాలుగా వస్తున్నా జ్ఞానం. ఇంటి చిట్కాల ద్వారా వైద్యం చెయ్యడం వల్ల డాక్టర్ కు కట్టే డబ్బులతో పాటు, మానసిక వ్యధని కు నివారించగలుగుతారు.

వీటన్నిటిని పక్కన పెట్టి. అసలు సాధారణంగా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరగటానికి రోజు కింద వివరించినట్టుగా కొన్ని చిన్న చిట్కాలు తప్పనిసరిగా పాటిస్తే పిల్లల ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

**నీరు**

నీరు ఎక్కువగా తీసుకోవడం వలన శరీరానికి వ్యాధులు సోకకుండా కాపాడుకోవచ్చు అని అందరికీ తెలిసిందే. పిల్లలకు ఎక్కువ నీటిని, ద్రవ పదార్థాలను ఇవ్వడం వలన రోగనిరోధక శక్తి పెరిగి, శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది.

**తేనె**

ప్రతిరోజూ ఒక స్పూన్ తేనే పిల్లలకు ఇవ్వడం వలన రోగనిరోధక శక్తి పెరిగి జ్వరం,జలుబు,దగ్గు సమస్యలు ఉండవు.

## ఇటలీ ఆన్లైన్ వీసా ను సాధించిన సాయికుమార్..

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12, సత్యమేవ జయతే ప్రతినిధి :- కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప బ్లాక్-36, ఫ్లాట్-9, నివాసి మధ్యతరగతి కుటుంబానికి చెందిన సాయి కుమార్ ఎలాంటి కన్సల్టెన్సీ సహాయం లేకుండా, స్వయంగా ఆన్లైన్లో అంచెలంచెలుగా మార్గదర్శకాలను అనుసరిస్తూ కష్టపడి ఇటలీ దేశానికి సంబంధించిన ఆన్లైన్ వీసాను విజయవంతంగా సాధించారు. 350 మంది అభ్యర్థులతో పోటీపడి అనేక సవాళ్లను ఎదుర్కొని హైదరాబాద్ నుండి మొదటి వ్యక్తిగా ఈ విజయం సాధించారు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ సాయి కుమార్ ను అభినందించారు.కార్పొరేటర్ జగన్ మాట్లాడుతూ..ఇంతటి కృషిచేసి తమ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ..ఈ విజయం వెనక తన కుటుంబం మరియు సోదరుడు పావన్ కుమార్ ప్రోత్సాహం ఎంతో ఉందని కొనియాడారు. తన కృషి, పట్టుదలతో పాటు తన కుటుంబం



నిరంతర ప్రోత్సాహం, మార్గదర్శం వల్లనే ఈ విజయం సాధించానని, అందువల్ల తనకెంతో గర్వంగా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా రాజీవ్ గృహకల్ప కాలనీవాసులు మాట్లాడుతూ..మా ప్రాంత యువతకు ప్రేరణగా నిలిచిన సాయికుమార్ కు ఇటలీలో బంగారు భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. వారు సాయి కుమార్ కు అభినందలు, శు భాకాంక్షలు తెలిపారు.

## దళితులను దగా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

**బీఆర్ఎస్ ఎస్ సి సెల్ వికారాబాద్ మండలం అధ్యక్షులు చిన్న లచ్చి శ్రీనివాస్.....**

సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్.. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్న ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి మరియు %c% మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగళ్ళ అశోక్ గారి ఆధ్వర్యంలో వికారాబాద్ మండలంలో అన్ని గ్రామాల చెందిన బి ఆర్ ఎస్ ఎస్ సెల్ పార్టీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించిన వికారాబాద్ మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు చిన్నలచ్చి శ్రీనివాస్

వారు మాట్లాడుతూ

ఎన్నికలో ఇచ్చినటువంటి హామీలు చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ ఎక్కడ కాంగ్రెస్ మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలలో దళితులు తగిన బుద్ది చెబుతారు.

అంబేద్కర్ అభయస్తం 12 లక్షలు

18 శాతం రిజర్వేషన్ ఇండ్ల స్థలాలు ఇల్లు కట్టుకోవడానికి ఆరు లక్షల పదవ తరగతి పాసైన విద్యార్థులకు 10,000 రూపాయలు దళితులకు పోడు అసైన్డ్ భూములు పట్టా చేయడానికి ఎన్నికలలో హామీ ఇచ్చి మరిచిపోయిన కాంగ్రెస్ కాంగ్రెస్ అంటేనే గత 60 సంవత్సరాలుగా దళితులను దగా చేస్తున్న పార్టీ అన్నారు.




ఈ సమావేశంలో మండల పార్టీ జనరల్ సెక్రెటరీ శివకుమార్ , మైనార్టీ అధ్యక్షులు గాయాక్ , సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్ నాయకులు మల్లికార్జున్, మరియు వివిధ గ్రామాల పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు రాళ్లచిట్టంపల్లి జంగయ్య, జైలు పల్లి సత్తయ్య, మదనపల్లి బందయ్య, ఎర్రవల్లి భీమయ్య, అత్వెల్లి బాలాజ్, పులుసు మామిడి మైపాల్, పులుసు మామిడి మైపాల్, పులుమద్ది ప్రభాకర్ సిద్ధులూరు యువ సునీల్, వీరంపల్లి జనార్దన్, ద్యాచారం యాదయ్య, అత్వెల్లి బాలాజ్ సిద్ధులూర్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

శనివారం 13 సెప్టెంబర్ 2025

## లిలకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య గారికి వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు సుమారు 5000 ఎకరాల పంటను రైతులు తీరంగ నష్టపోయారని మరియు సింగూర్ బ్యాక్ వాటర్ ద్వారా ఆ పరిసర ప్రాంతాల రైతుల పంట పొలాలు నీట మునిగి తీవ్రంగా నష్టం వాటిల్లిందని వారికి వెంటనే ప్రభుత్వం ప్రతి పంటకు ప్రతి ఎకరానికి 15,000 రూపాయల పంట నష్టపరియారాన్ని చెల్లించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య గారికి వినతిపత్రం అందజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు..

మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ...

నారాయణఖేడ్ నియోజకవర్గం లో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారు వరి, పత్తి పెసరు మినుము సోయా తదితర పంటలు సాగు చేసి ఈ వర్షానికి నీట మునిగి రైతులు అప్పుల పాలు అవుతున్నారని వారిని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే గారితో పాటు కల్హేర్ మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, సీనియర్ నాయకులు నారాయణ తదితరులు ఉన్నారు.

## సిపిఎం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ..

**దేశ రాజకీయ రంగంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి లేని వెలితి స్పష్టంగా కనిపిస్తున్నదిలి**

**కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పిస్తున్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్....**





సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ పట్టణం లో ఏచురి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ భారతదేశ రాజకీయ రంగంలో కమ్యూనిస్టు పార్టీ మార్బిస్టు యోధుల్లో ఒకరు కామ్రేడ్ సీతారాం ఏచూరి గారు అని మార్బ్ సిద్ధాంతాన్ని భారత దేశ పరిస్థితుల కనుగుణంగా అన్వయింపజేసి దోపిడి పీడన కుల వివక్ష అంటరానితనం ఉన్నంతవరకు ఎర్రజెండా ఎప్పుడు పేదలకు ఆచరించుకొని వర్గ పోరాటాల ద్వారానే భారత దేశ సమస్యలు పరిష్కారమైతావని దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు దిక్సూచిగా నిలబడిన మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని అన్నారు భారత రాజ్యాంగ మౌలిక విలువలు అయిన ప్రజాస్వామ్యం లౌకికవాదం ఫెడరలిజం సామాజిక న్యాయం సమానత్వం భారత రాజ్యాంగ రక్షణకై అనేక ఉద్యమాలు నడిపిన వ్యక్తి అని అన్నారు మతోన్మాద శక్తులు దేశంలో కులమత ప్రాత్పాదికన ప్రజలను విడగొట్టి అనేక విధ్వంసాలు సృష్టించాలనుకున్న ప్రతిసారి పార్టీ శ్రేణులను ఐక్యపరిచి మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలకు రూపకల్పన చేశారన్నారు ప్రపంచంలో ఉన్న సోషలిస్టు దేశాలలో కలియతిరిగి ఆర్థిక సంక్షోభాలు ఎదుర్కొంటున్న దేశాలకు వామపక్ష ఆలోచనలను నూరిపోసిన గొప్ప మేధావి అని అన్నారు విద్యార్థి దశ నుంచే వామపక్ష ఆలోచనలను వంట పట్టించుకోని సిపిఎం పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ అఖిల భారత స్థాయిలో జాతీయ కార్యదర్శిగా పనిచేస్తూ అకాల మరణం చెందడం %జూవీ% పార్టీకి తీరని లోటు అని అన్నారు పార్లమెంటు రంగంలో రాజ్యసభ సభ్యులుగా ఉండి దేశ పరిస్థితులపై సంపూర్ణ అవగాహన పెంచుకొని ప్రజల సమస్యలపై ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పార్లమెంటులో అనేక సందర్భాలలో గళం విప్పారని ఆయన వాగ్చాతుర్యం ఇతర ప్రతిపక్షాలు కూడా మెచ్చుకొని పోరాటాలలో భాగస్వామ్యం అయ్యేవారని సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు చేసే సందర్భాలలో సీతారాం ఏచూరి గారు ప్రతిపక్షాలను సహనంతో సమన్వయంతో ఐక్యపరిచేవారని సంకీర్ణ ప్రభుత్వాలు నడిపించే వారని అన్నారు రాబోయే కాలంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి గారు ఆశించి నడిచిన మార్గంలో ప్రజల సమస్యల పరిష్కారం కై వర్గ పోరాటాలు నిర్వహిస్తూనే సమ సమాజ స్థాపన కై నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రామకృష్ణ, శ్రీనివాస్ బుగ్గప్ప సుదర్శన్ సతీష్ నర్సమ్మ నవీన్ కుమార్ నాయకులు అగ్బూర్ లక్ష్మయ్య రఘురామ్ దశరథ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఆటో డ్రైవర్ల బ్రతుకులు అగమ్యగోచారం...

## - బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి





**- బిఆర్టియు ఆటో యూనియన్ జెండా ఆవిష్కరణ, భారీ ర్యాలీ...**

సత్యమేవ జయతే – గుమ్మడిదల

ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తిగా అగమ్యగోచరంగా మారిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. గుమ్మడిదల మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అనుబంధ సంస్థ బిఆర్టియు మల్లికార్జున ఆటో అసోసియేషన్ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రధాన వీధుల గుండా ఆటో ర్యాలీ నిర్వహించరు. ఆటో యజమానులు, డ్రైవర్లు భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తిగా అయోమయంగా మారిందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడంతో పాటు ఆటో డ్రైవర్లకు నెలకు 12 వేల రూపాయలు వేతనం అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి నేటివరకు అమలు చేయకపోవడం సబబు కాదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మికులు, ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, డ్రైవర్లు సంఘటితంగా ముందడుగు వేస్తేనే ప్రభుత్వాలు పట్టించుకుంటాయని ఆయన పిలుపునిచ్చారు. త్వరలోనే ఆటో డ్రైవర్లందరికీ బీమా సౌకర్యం కల్పించేందుకు బీఆర్ఎస్ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు నరసింహారెడ్డి, హనుమంత్ రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, వేణు, నాయకులు దేవేందర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి,తుపాకుల రాజు, వెంకట్రాంరెడ్డి, సత్యనారాయణ, రుక్మారెడ్డి,ఆంజనేయులు, గోపాల్, మురళి, ప్రకాష్, గణేష్, చక్రపాణి, రమేష్, ఆటో అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి వీర, అశ్వక్ ఖాన్, వెంకటేష్, శ్రీకాంత్ లక్ష్మీపతి, శివ, రమేష్, దయానంద్, స్థానిక నాయకులు, ఆటో యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెట్టండి..!

**-ఇందిరమ్మ, డబుల్ బెడ్ రూం అర్హులను గుర్తించండి**

**ప్రతి రోజు ఓ గంట వార్డుల్లో పర్యటించాలి**

**సమస్యల పరిష్కారానికి సమన్వయంగా పనిచేయాలి**

**కాంట్రాక్టర్లతో మాట్లాడి పనుల్లో వేగం పెంచాలి**

**-%తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**- మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష..**




సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..తాండూరు, : సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ యాదగిరి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డిలతో కలిసి అధికారులతో చర్చించారు. మున్సిపల్ లోని ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, అడ్మినిస్ట్రేటివ్, శానిటేషన్ విభాగాలతో పాటు వార్డు ఆఫీసర్లు, మాజీ కౌన్సిలర్లతో కలిసి సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఒక్కో విభాగంలో ఏయే సమస్యలు ఉన్నాయి..? ఏయే పనులు పెండింగ్ లో ఉంచారు..? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? అని అడిగితెలుసుకున్నారు. వార్డు ఆఫీసర్లు నిర్వహిస్తున్న విధులపై ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లతో చర్చించి పెండింగ్ లో అభివృద్ధి పనులు పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ రోడ్లు, మురుగు కాలువలు ఇతర పనులపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ముఖ్యంగా ప్రజలకు తాగునీటి సరఫరా విషయంలో ఇబ్బందులు రావద్దని, ఏమైనా లీకేజీలు ఉంటే మరమ్మత్తులు చేయించాలన్నారు. అదేవిధంగా టౌన్ ప్లానింగ్. విభాగంలో డిప్యూటేషన్ పై వెళ్లిన అధికారులను తిరిగి రప్పించాలని కమీషనర్ ను ఆదేశించారు. పట్టణంలో అక్రమ నిర్మాణాలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించి తక్షణ చర్యలు. తీసుకోవాలని సూచించారు. శానిటేషన్ విభాగంలో ప్రస్తుతం ఉన్న ట్రాక్టర్లు, ఆటోలు, ఇతర వాహనాలను వినియోగించుకోవాలని, మిగతా వాటిని మరమ్మత్తులు చేయించి వాడుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా పట్టణంలో పారిశుద్ధ్యం తలెత్తకుండా చూడాలన్నారు. అదేవిధంగా పట్టణంలో విద్యుత్ దీపాల సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మున్సిపల్ లో విధుల్లోకి వచ్చిన వార్డు ఆఫీసర్లు ప్రతిరోజూ 1, 2 గంటలు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం, ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ వంటి పథకాల అమలును పర్యవేక్షించాలన్నారు. ఈ పథకాలకు ఎవరైనా అర్హులు దూరమై ఉంటే గుర్తించి.. వారికి పథకాలు అమలయ్యే విధంగా చూడాలన్నారు. డబుల్ బెడ్రూం, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించాలని, ఇందిరమ్మ లబ్ధిదారులు ఎవ్వరు మిస్ కావద్దని అన్నారు. ఆయా వార్డుల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు జవాబుదారిగా సమస్యలను పరిష్కరించాలన్నారు. పట్టణ అభివృద్ధిలో తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ సాజిద్ అలీ. మాజీ ఫ్లోర్ లీడర్ లింగదలి రవికుమార్, నాయకులు బోయరాజు, సత్యమూర్తి దొరశెట్టి, మహిళ నాయకురాలు శోభారాణి, డీఈ మణిపాల్, ఏఈ ఖాజా హుస్సేన్, మేనేజర్ నరేందర్ రెడ్డి, శానిటరీ ఇను స్పెక్టర్లు ఉమేష్, వెంకటయ్య, టౌన్ ప్లానింగ్, మెప్మా, వార్డు ఆఫీసర్లు, జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయండి:వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్..

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా...శుక్రవారం వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని బి ఆర్ ఎస్ భవన్ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం) లో నిర్వహించిన వికారాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు మరియు సభ్యుల సమావేశంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని దిశా నిర్దేశం చెయ్యడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగళ్ళ అశోక్ జనరల్ సెక్రెటరీశివకుమార్ మైనార్టీ విభాగం అధ్యక్షులు గయాజ్ ఎస్ సి సెల్ విభాగం అధ్యక్షులు శ్రీనివాస్, సోషల్ మీడియా అధ్యక్షులుఅనిల్ నాయకులు మల్లికార్జున్ మరియు మండలంలోని గ్రామాల ఎస్ సి సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు



## నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పరామర్శ

సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారు ఇటీవల మాసాయిపేట గ్రామంలో మరణించిన కుక్కదువ్వ అంజయ్య, శేషని బాలమణి, శివంపేట పోచమ్మ గార్ల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మాసాయిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోడూరి జగదీష్ గౌడ్ గారి తండ్రి కిష్ట గౌడ్ అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంలో వారిని కలసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ ఊదండపురం నాగరాజు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండారం శీను, అలాగే నాయకులు దశరథ్, వెంకటేష్, లక్ష్మణ్, శంకర్, రమేష్, బాలేష్, శ్రీనివాస్, ప్రకాష్, గ్యాస్ రాజు, ధనరాజ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.





సత్యమేవ జయతే
శనివారం 13 సెప్టెంబర్ 2025

## మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు లేని పోనీ ఆరోపణలు చేస్తే సహించం .బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి....



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.... మర్పల్లి మండల కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో పత్రిక సమావేశం నిర్వహించారు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బీ ఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పై మాట్లాడడం కాదు 10 సంవత్సరాలు అభివృద్ధిని చూసి మాట్లాడాలని అన్నారు. రాజకీయాలలో అభివృద్ధి కోసం కొట్లాడాలి కానీ వ్యక్తిగత విమర్శలు అనవసరం అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ లో చేరుతారని కొంతమంది కాంగ్రెస్ నాయకులు అన్నారని కానీ కొన్ని రోజులలో కాంగ్రెస్ నాయకులు మాత్రం హితవు పలికారు.ఈ సమావేశానికి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## సింగరేణిని బతికించుకోవాలి

### - ఆలోచించి మార్గం కనిపెట్టండి అండగా ఉంటాం

### - సింగరేణి కార్మిక సంఘం నాయకులతో

### - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



సత్యమేవ జయతే – హైదరాబాద హైదరాబాద్ : సింగరేణిని బతికించుకోకపోతే భవిష్యత్తు తరాలకు ఏమి ఇవ్వలేం.. సింగరేణిని పది కాలాలపాటు కాపాడుకునేందుకు ఏం చేయాలో కార్మిక సంఘాలు ఆలోచించి మార్గం కనిపెట్టండి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సింగరేణి కార్మిక సంఘాలతో డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. సింగరేణి సంస్థలో పనిచేసే వారు సంస్థ గురించి విధానపరమైన నిర్ణయాలు తీసుకోకపోతే నష్టం జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మారిన ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో ఎక్కడ తక్కువ ధరకు బొగ్గు లభిస్తే అక్కడ కొనుక్కునే అవకాశం ఏర్పడింది. ఈ నేపథ్యంలో సింగరేణి ఉత్పత్తి చేసే బొగ్గు అమ్మకం కాకపోతే మిగిలిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. అన్ని సంఘాలు సమావేశమై సింగరేణి భవిష్యత్తు గురించి నిర్ణయాలు తీసుకోవాలి, వాటిని అమలు చేసేందుకు సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి సంస్థను బతికించుకునేందుకు ఉన్న అన్ని మార్గాలు అన్వేషించాలని కార్మిక సంఘాలకు సూచించారు. కార్మిక సంఘాలు అవగాహన లేకుండా హిస్టారికను మాట్లాడితే సంస్థపు నష్టం జరుగుతుంది. మారిన ఆర్థిక పరిస్థితులు, ఓపెన్ మార్కెట్లో బొగ్గు కొనుగోలు చేసే పరిస్థితి పోటీలో నిలబడాలంటే ఏం చేయాలి అనే విషయాలను సింగరేణి అధికారులు కార్మికులకు భోజనం పెట్టి వివరించాలని, ఆఫ్ డే లీవ్ ఇచ్చి మరి విషయాలను వివరించాలని సింగరేణి అధికారులకు తెలియజేసినట్లు తెలిపారు. సమావేశంలో మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక ప్రసాద్, కార్మిక సంఘం నాయకులు ధర్మపురి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఇక క్రాకర్స్ బంద్.. సుప్రీంకోర్టు సంచలనం!



సత్యమేవ జయతే – న్యూఢిల్లీ న్యూఢిల్లీ : దేశంలో ఇకపై పటాకులపై పూర్తిస్థాయి నిషేధం అవసరమని సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీ%–%ఎన్సిఆర్‌లో మాత్రమే కాకుండా దేశమంతటా బాణసంచా కాల్చడాన్ని నిషేధించాల్సిన అవసరం ఉందని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ స్పష్టం చేశారు. కాలుష్యం సమస్య కేవలం ఢిల్లీ ప్రజలకే పరిమితం కాదని, దేశంలోని పలు ప్రాంతాల్లో వాయు కాలుష్యం భయంకర స్థాయికి చేరుకుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఇందుకు సంబంధించి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇప్పటికే ఢిల్లీ%–%ఎన్సిఆర్ ప్రాంతంలో బాణసంచా అమ్మకం, నిల్వ, రవాణా, తయారీపై నిషేధం విధిస్తూ ఏప్రిల్ 3న ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులపై దాఖలైన పిటిషన్ విచారణలో భాగంగా ఈ వ్యాఖ్యలు వెలువరించింది.

# మహిళలు ఆత్మ విశ్వాసంతో వ్యాపారవేత్తలుగా ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్...

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా...
శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో
వీ హబ్ ఆధ్వర్యంలో జిల్లా స్వయం సహాయక సంఘాలు, మహిళా పారిశ్రామికవేత్తలకు “ ర్యాంప్ వుమెన్ అక్సెలేరేషన్ ప్రోగ్రాం” పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ...
రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. బ్యాంకుల ద్వారా ప్రతి సంవత్సరం పెద్ద మొత్తంలో రుణాలు అందించడం జరుగుతుందని, మహిళలు పొందుతున్న రుణాలచే ఆర్థికంగా ఎదిగేందుకుగాను, కుటుంబాల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సదుద్దేశంతో వెబ్ హబ్ ద్వారా వ్యాపారాలు చేసుకునే విధంగా శిక్షణతో పాటుగా మెలకువలను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాల ద్వారా ఉత్పత్తి రంగంలో రాణించి, తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొనిఆదాయాన్ని సమకూర్చుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో వ్యాపారాలు చేసుకుంటూ ముందుకు వెళ్తూ గౌరవంగా బతికేలా తమ చొరవ చూపాలని ఆయన సూచించారు.డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా సంవత్సరానికి 610 కోట్ల రూపాయల రుణాలు అందించడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకొని మహిళలు వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు.
వరల్డ్ బ్యాంక్ మరియు కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ శిక్షణ ద్వారా మహిళలు వ్యాపారాలు నిర్వహించుకొని ఆదాయపరంగా ఎదిగేందుకు ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని ఆయన తెలిపారు.రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్నఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పారిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు.వీ హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ మాట్లాడుతూ... టెక్స్ టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పత్తుల తయారీ, హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో వీ హబ్






అసోసియేట్ డైరెక్టర్ శ్రీ ఊహ, పరిశ్రమల శాఖ జీఎం మహేశ్వర్, వీ హబ్ ప్రాజెక్ట్ మేనేజర్ తాజ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్, అడిషనల్ డిఆర్డిఓ నర్సింలు, మెప్మ పీడి రవి కుమార్, డిపిఎం కొమరయ్య, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జానకి, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

**- బాల్య వివాహాలతో అమ్మాయిపై దారుణమైన ప్రభావం**

**- బాల్యవివాహాలతో తీవ్రమైన అనర్థాలు**

**- సాధన ఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ రమేశ్ యాదవ్...**




సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్: సమాజంలో బాల్యవివాహాలను ర్మూలించేందుకు అన్ని మతాల పెద్దలు కృషి చేయాలని సాధన ఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ రమేశ్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ పరిధిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో పురోహితులు, పలు మస్జీదుల్లో ఖాజీలతో సాధన ఎన్జీఓ ప్రతినిధులు బాల్య వివాహాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ రమేశ్ యాదవ్ మాట్లాడుతూ.. బాల్య వివాహాల రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా 39 దేశాల్లో ప్రతిజ్ఞ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో బాల్యవివాహాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని తెలిపారు. బాల్యవివాహాలు చేయడం ద్వారా అమ్మాయిల జీవితంపై దారుణమైన ప్రభావం ఉంటుందని తెలిపారు. బాల్య వివాహం చేయడంతో కొంతమంది నిరక్షరాస్యులుగా మారిపోతున్నారని, అంతేకాకుండా హింసకు గురై మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని చెప్పారు. ముఖ్యంగా ప్రసూతి, శిశు మరణాలు పెరిగిపోతున్నాయని వెల్లడించారు. బాల్య వివాహాలను నిర్మూలించేందుకు పురోహితులు, పాస్టర్లు, ఖాజీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ జిల్లాను బాల్యవివాహాల రైతు జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నర్సింహులు, జి.రమేష్, రోజా, పురోహితులు, ఖాజీలు తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరినగర్ ఉన్నత పాఠశాలకు దక్కిన అరుదైన గౌరవం

### మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన ఉపాధ్యాయినులు..

సత్యమేవ జయతే,సెప్టెంబర్ 12, కుత్బుల్లాపూర్ ప్రతినిధి:- కుత్బుల్లాపూర్ నియోజక వర్గం,జగద్గిరిగుట్ట డివిజన్,జగద్గిరినగర్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు తెలుగు ఉపాధ్యాయినీలు కుత్బుల్లాపూర్ మండల ఉత్తమ ఉపాధ్యాయినిలుగా ఎంపికయ్యారు.డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక శాసన సభ్యులు కె.పి.వివేకానంద్ సౌజన్యంతో మండల స్థాయిలో ఇవ్వబడుతున్న ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు బహదూర్ పల్లి లోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్లో జరిగింది.ఈ మేరకు జగద్గిరినగర్ ఉన్నత పాఠశాలలో (స్కూల్ అసిస్టెంట్ ) తెలుగు ఉపాధ్యాయినులు 20 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దినందుకుగాను వారి విశేష సేవలను గుర్తించి అవార్డులకు ఎంపిక చేశారు.విద్యార్థుల అభిమానాన్ని చురగొన్నటువంటి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినిలు యం.సి.జ్యోతి,నీలకంఠం శైలజ రాణి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని పి.శ్రీదేవి లను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ చేతుల మీదుగా అవార్డుతో సత్కరిస్తూ శాలువాతో సన్మానించారు.ఈ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయినిలు మాట్లాడుతూ పాఠశాలనే దేవాలయంగా భావిస్తూ తమ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తూ వారి ఉజ్వల భవితకు పునాదులు వేస్తున్నందుకు తమకు దక్కిన అరుదైన గౌరవమని సంతోషం వ్యక్తం చేశారు.ఇది జీవితంలో మరిచిపోలేని గొప్ప అనుభూతి అని అన్నారు.ఈ





కార్యక్రమంలో
పలు ఉపాధ్యాయ సంఘాలు నాయకులు మూడు మండలాల విద్యాధికారులు,కుత్బుల్లాపూర్ మండలం విద్యాధికారిణి జెమినీ కుమారి తోపాటు జగద్గిరినగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ రెడ్డి,ఉపాధ్యాయులు సుధాకర్,సుభాష్,త్రివేణి,శ్రీదేవి రామారావు,రామకృష్ణ రాజు,గౌరీశంకర్,కిష్టయ్య,ఉష శ్రీ,జయ రాథోడ్ లు పాల్గొని అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

## గద్వాల్‌లో మూడవ తెలంగాణ ఇంటర్ డిస్టిక్ టైక్వాండో ఛాంపియన్షిప్ ఘన ప్రారంభం



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో మూడవ తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్టిక్ టైక్వాండో ఛాంపియన్షిప్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా క్రీడా అధికారి పి. జితేందర్, రిటైర్డ్ డివైస్వో బి.ఎస్. ఆనంద్, తెలంగాణ స్టేట్ టైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె. శ్రీహరి మాస్టర్ కలిసి ప్రారంభించారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి "క్యాడెట్" మరియు "సీనియర్" విభాగాల్లో 800 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలు నవంబర్ 7 నుండి 10 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, రాయబరేలి జిల్లాలో జరగబోయే జాతీయ స్థాయి టైక్వాండో క్రీడల్లో తెలంగాణకు ప్రాతినిధ్యం వహించనున్నారు అని జిల్లా టైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు మాస్టర్ ఆచారి తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర టైక్వాండో ట్రెజరర్ జి. సంతోష్, టెక్నికల్ కమిటీ చైర్మన్ జి. వెంకటస్వామి, జిల్లా సీనియర్ క్రీడాకారులు పి.ఎస్. శ్రీనివాస్ శెట్టి, టి. రంగస్వామి, టి. మారుతి, ఏ. బాలకృష్ణ, బి. రామాంజనేయులు, లింగేష్, శ్రీను, సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్రంలోని 33 జిల్లాల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు హాజరయ్యారు.

జాతీయ స్థాయిలో ప్రతిభ చాటే క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రానికి గౌరవం తీసుకురావాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## గ్రూప్-1 పరీక్షలో ప్రభుత్వం విఫలం.

## - రైతులు, నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేస్తుంది.

## - బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు.



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : గ్రూప్-1 పరీక్షలు మళ్ళీ నిర్వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు డిమాండ్ చేశారు. గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో టీజీపీఎస్సీ విఫలమైనందుకు నైతిక బాధ్యత వహిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలన్నారు. శుక్రవారం ఆయన ఐజ మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. గ్రూప్-1 పరీక్ష పై హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి ఒక చెంపపెట్టు లాంటిదన్నారు. పరీక్షలో అవకతవకులు చోటు చేసుకోవడంతో అభ్యర్థులు నిరుత్సానికి లోనుకావడంతో పాటు మానసికంగా కృంగిపోయారని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో. 29 ప్రకారము రిజర్వేషన్లలో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పోటీ పరీక్షలలో రిజర్వేషన్లు పాటిస్తూ జీవోను సవరించాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వము గ్రూప్-1 పరీక్షలు మళ్ళీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని నిరుద్యోగులతో పాటు రైతన్నలను కాంగ్రెస్ ప్రభుత్వము నెట్టు నిలువను మోసం చేస్తుందన్నారు. సరిపడ యూరియాను సరఫరా చేయడం లేదన్నారు. రైతన్నలు తెల్లవారుజాము నుండి రైతు వేదిక కేంద్రాల దగ్గర, పిఎసిఎస్ కేంద్రాల దగ్గర పడిగాపులు కాస్తున్నారని అన్నారు.యూరియా సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. వ్యవసాయ పనులను వదులుకొని మరి కేంద్రాల దగ్గర రైతులు కాలాన్ని వెల్లదిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదని విమర్శలు చేశారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు మణికుమార్, శివన్న, వాటర్ దాసు ఇతరులు పాల్గొన్నారు.

### హైటెక్ సిటీలో మహిళల సాధికారతపై మంత్రి డా. వివేక్ వెంకటస్వామి హెూరాహెూరీ పిలుపు



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : హైటెక్ సిటీలోని టెక్ మహీంద్రా ప్రాంగణంలో నిర్వహించిన సీఐఐ భారతీయ మహిళా సాధికారత %-% వాయిస్ ఫర్ చేంజ్ కార్యక్రమంలో కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం కల్పించడంలో సీఐఐ కీలకపాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. ఇంద్రా మహిళా శక్తి వంటి పథకాల ద్వారా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు మరిన్ని అవకాశాలు అందిస్తున్నదని తెలిపారు. దేశ ఆర్థిక వృద్ధి కోసం మహిళలు వ్యాపారరంగంలో ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.మహిళల్లో బహుళ కర్తవ్యాలు నిర్వహించే నైపుణ్యం, ధైర్యం సహజసిద్ధమని గుర్తుచేసిన ఆయన, ప్రతి కుటుంబంలోని మహిళకు అవకాశం ఇవ్వడం సమాజపు బాధ్యత అని అన్నారు. తన కుటుంబంలోని మహిళలు కూడా విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఉన్నారని పేర్కొన్నారు.యువత చిన్న మొత్తంతో వ్యాపారం మొదలుపెట్టి, దాన్ని సవాలుగా స్వీకరించాలని సూచించారు. తప్పు నిర్ణయాలు కూడా జీవితానికి పాఠాలు నేర్పుతాయని చెప్పారు. గ్రామీణ మహిళల్లో అపారమైన ప్రతిభ ఉందని, వారికి ప్రోత్సాహం ఇస్తే దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.మహిళల శక్తిని వేదికలపైనే కాకుండా ప్రతి ఇంట్లో గుర్తించి, అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత అని మంత్రి డా. వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.

# బీసీలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం : బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు,వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచందర్ ని బీసీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ గురువారం బంజారాహిల్స్ లోని బీసీవై పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీలు వెనకబడి ఉన్నారని అందుకు అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ అమలయింతవరకు మనమందరం కలిసి పోరాడ వలసిన బాధ్యత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. బిసి ప్రజలను ఐక్యం చేసి నాయకత్వ లక్షణాలను పెంపొందింప చేసి బీసీల హక్కుల కోసం బీసీల రాజాధికారం కోసం పోరాడేలా సైనికులను తయారు చేసుకోవాలని అన్నారు. అత్యధిక జనాభా ఉన్న బీసీలు ఈ తరం వరకు కూడా వెనుకబడే ఉన్నామని రాబోయే తరాల వారికైనా మన హక్కులను సాధించి పెట్టాలని అందుకు అందరం కలిసికట్టుగా పోరాడాలని అన్నారు .బీసీవై పార్టీని స్థాపించి బిసి నాయకులను ఎంఎల్ఎ లను ఎంపీలను తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు. బోడె రామచందర్ యాదవ్ దానికి స్పందిస్తూ బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎమ్మెల్యేలుగా వివిధ నాయకులుగా తీర్చిదిద్దుతుందని హామీ ఇచ్చారు. వీరితోపాటు వికారాబాద్ జిల్లా కన్వీనర్ శంకర్ యాదవ్ వికారాబాద్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీశైలం యాదవ్, మేడ్చల్ జిల్లా యాదవ సంఘం నాయకులు రాజశేఖర్ యాదవ్, పద్మశాలి సంఘం కన్వీనర్ రాజేందర్ నేత, ముదిరాజ్ సంఘం శ్రీశైలం, వికారాబాద్ మండల కన్వీనర్ యాదగిరి యాదవ్ మండల కన్వీనర్ సుధాకర్ యాదవ్ మరియు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రైతుల కోసం చెమట సుక్కకు సలాం చేసిన మానుకోట జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్



సత్యమేవ జయతే - మానుకోట మానుకోట : మానుకోట జిల్లాలో ఎరువుల సరఫరా క్రమంలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ చూపిన వినయం, కర్తవ్యనిబద్ధత అందర్నీ ఆకట్టుకుంది. రాత్రి వర్షంలోనే యూరియా లారీలు గోడౌన్ల వద్దకు చేరగా, హమాలీల కొరతతో కొద్దిగా ఆలస్యం కావడంతో రైతులకు ఇబ్బంది కలగకూడదనే ఆందోళనతో ఎస్పీ స్వయంగా అక్కడికి చేరుకున్నారు.

హమాలీల వద్దకు వెళ్లి వారి భుజాలపై చేయి వేసి, "మీ చెమట సుక్కలే ఈ నల్లరేగడి పొలాల్లో గంగలా ప్రవహిస్తున్నాయి. మీ కష్టం వల్లే రైతులకు ఎరువులు సమయానికి అందుతున్నాయి" అని చెప్పి వారిని ఉత్సాహపరిచారు. అంతేకాకుండా, కొంతమంది అధికారులు డ్యూటీలో భాగంగా కఠినంగా మాట్లాడి ఉంటే, అది కేవలం రైతులకు ఎరువులు ఆలస్యం కాకుండా అందించాలనే ఉద్దేశ్యంతోనేనని స్పష్టం చేశారు. "వారి తరఫున నేను అన్నగా క్షమాపణ కోరుతున్నాను" అని చెప్పగానే అక్కడి హమాలీల కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఒక ఉన్నతాధికారి తమ కష్టాన్ని గుర్తించి ఇంతగా గౌరవించడంతో వారి మనసులు ద్రవించాయి. "హెట్సాప్ ఎస్పీ గారు, మీ వెంటే మేమున్నాం" అంటూ పిడికిలి బిగించారు. ప్రజలకు చేరువై, వారి మనోభావాలను అర్థం చేసుకుని, గౌరవించే అధికారిగా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ జిల్లా మొత్తం రోల్ మోడల్‌గా నిలుస్తున్నారు.

# గట్టు మండలంలో ప్రైవేట్ స్కూల్ బస్సు ప్రమాదం %-% అడిషనల్ కలెక్టర్ కఠిన చర్యల పిలుపు



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : గట్టు మండలం సల్కాపురం గ్రామం నుండి అరగిద్దకు వెళ్లే జ్ఞాన సరస్వతి ప్రైవేట్ స్కూల్ బస్సు అదృశ్యంగా బోల్తా పడిన ఘటనలో 20 మంది పిల్లలు ఉన్నారు. ఇద్దరికి తీవ్రమైన గాయాలు, మిగతా వారికి స్వల్ప గాయాలు అయ్యాయి. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల ఈ ప్రమాదం జరిగింది.

ఈ ఘటనపై అడిషనల్ కలెక్టర్ అన్ని కఠిన చర్యలు తీసుకోవాలని, జ్ఞాన సరస్వతి స్కూల్ గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని చెప్పారు. ప్రైవేట్ స్కూల్ బస్సులపై కఠిన నియంత్రణలు ఉండకపోవడం, సీట్ల పరిమితికి మించి విద్యార్థులను చేర్చడం, క్లీనర్ లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు తీవ్రంగా చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు.

జిల్లాలోని అన్ని ప్రైవేట్ స్కూల్లలో బస్సుల నియంత్రణలు, ఫీజుల నియంత్రణలు కఠినంగా అమలు చేయాలని, తద్వారా ప్రభుత్వ బడులకు మరింత ఆకర్షణ రావాలని అదిషనల్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ గద్వాల్ నియోజకవర్గ అధ్యక్షులు బండారి ఎస్. రాజు, స్వేరో జోగులాంబ గద్వాల్ జిల్లా అధ్యక్షులు బండారి సునంద్, చింతరేవుల సురేష్, నగేష్ పాల్గొన్నారు.

### చింతపల్లి ఆర్%ం%ఆర్ కాలనీలో అభివృద్ధి పనుల శంకుస్థాపన %-% ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు



సత్యమేవ జయతే - చింతపల్లి చింతపల్లి : చింతపల్లి మండలంలోని ఆర్%ం%ఆర్ కాలనీలో సైడ్ డ్రైన్లు, అంతర్గత సీసీ రోడ్లు, భూగర్భ డ్రైన్లు మరియు నూతన ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్, నల్గొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయమని తెలిపారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో ఆర్%ం%ఆర్ కాలనీలో అన్ని వసతులతో అభివృద్ధి చేయడం, అంతర్గత రోడ్లను ఏర్పాటు చేయడం, ప్రధాన రహదారులను విస్తరించడం జరుగుతున్నదని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా చేపట్టి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఆర్%ం%ఆర్ నిధులతో 1135 లక్షలు, డిఎంఎఫ్ నిధులతో 26.2 లక్షలు వ్యయించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారన్నారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులు హామీ ఇచ్చారు.

## నూతన తరగతి గదులను నిర్మించాలి. ధరూర్ ఎమ్ఈవో వినతిపత్రం అందజేసిన బీఎస్పీ గద్వాల అసెంబ్లీ కార్యదర్శి దేవన్న.



సత్యమేవ జయతే - ధరూర్ ధరూర్ : నూతనంగా అదనపు తరగతి గదులను నిర్మించాలని బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల అసెంబ్లీ కార్యదర్శి దేవన్న మరియు ముత్యాల ఆంజనేయులు అన్నారు. ధరూరు మండల పరిధిలోని సోంపురం గ్రామాలలో ఉన్న ప్రాథమిక పాఠశాల తరగతి గదులు శిథి %శ్రీ%లావస్థకు చేరుకున్నాయని అన్నారు. ఒకటి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు ఒక తరగతి గదిలో విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. తరగతి గదులు శిథిలావస్థకు చేరుకోవడంతో ఎప్పుడు ఏం సంభవిస్తుందో తెలియదని వాపోయారు. ఈ మేరకు శుక్రవారం సోంపురం, పార్చర్ల గ్రామ ప్రజలతో కలిసి ఆయన ధరూర్ మండల కేంద్రంలోని మండల విద్యాధికారి రవీంద్రబాబుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నష్టం జరగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే తరగతి గది ఉండడంతో ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారని అధికారులకు విన్నవించారు. ప్రస్తుత వర్షాకాలంలో ఒకే గదిలో విద్యార్థులను కూర్చోబెట్టడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు. సమస్యలను ఉన్నత అధికారులకు విన్నవించి తక్షణమే నూతన తరగతి గదిలో ఏర్పాటు చేయాలని ఆయన విన్నవించారు. పెద్ద అంజి,తిమప్ప, ఖజన్న, చిన్న బాబు, వెంకటేష్,రాము,లాజర్, అగ్రేష్, కృష్ణ ఇతరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



# శ్రీ వేంకటేశ్వర దివ్యచరిత్ర-2

## భృగువు చరిత్ర:



భృగువు బ్రహ్మామానసపుత్రులలో ఒకడుడు.
ఇతని పుత్రుడుడు కవి. పౌత్రుడు అసురులకు గురువు అయిన శుక్రాచార్యులు.
భార్గవ వంశ మూలపురుషుడు అయిన భృగువు బ్రహ్మ హృథయ స్థానం నుండి జన్మించెను
ఇదికాక ఇతనికి ఖ్యాతివలన ధాత, విధాత అని ఇరువురు కొడుకులు కలిగిరి. అందు ధాతకు మృకండుడుడు, విధాతకు ప్రాణుడుడును జన్మించిరి.
ప్రాణుని కొడుకు వేదశిరుడుడు. వేదశిరుని కొడుకు ఉశేనస్సు. మృకండుని కొడుకు మార్కండేయుడుడు.
భృగు మహర్షి ప్రజాపతులలో నవ బ్రహ్మలలో అగ్రజుడు కనుక ఆయన అత్యంత శక్తివంతుడే కాకుండ సకల దేవతలకు సకల ఋషులకు మానవులకు పూజ్యుడు
వారుణ యాగమున అగ్ని తేజమున జన్మించెను కనుక "వారుణీ విద్య" కు అధిపతి అయ్యారుఇతడుడు భాగీరథీ దక్షిణతీరమున మహాపద్మము అనియెడు పురమునందు ఉండెనుఅతని భార్య పులోమ గర్భవతిగా ఉన్నప్పుడు, ఒకనాడు భృగువు "నేను నదీ స్నానానికి వెళ్ళొస్తాను, ఈలోగ నువ్వు నిత్యాగ్నిహోత్రానికి అవసరమిన సామాగ్రి కూర్చుము" అని చెప్పి వెడలినాడు.
పులోమ హోమగుండంలో అగ్ని వెలిగించి, మిగతా పనులు చేసుకుంటూ వుండగా
పులోముడు అను రాక్షసుడు, అక్కడికి వచ్చి ఆమెను చూసి కామించి, ఆమె గురించి అగ్నిదేవున్ని అడుగుతాడు.
" నేను నిజం చెప్పిన పులోమకి హాని కలుగును, అబద్ధము చెప్పిన నాకు అసత్య దోషము అంటును అని" అని అగ్నిదేవుడు యోచించి
చివరికి నిజమ చెప్పాలనే నిర్ణయంతో, ఆమె భృగు మహర్షి భార్య పులోమ అని చెప్తాడు.
పులోముడు ఆమెను పెళ్ళి కాకముందు ప్రేమిస్తాడు
కాని పులోమ తిరస్కరిస్తుంది.
ఇప్పుడు సమయం వచ్చిందని ఆమెను చెరబట్టాలని నిశ్చయించి
పేద్ద వరాహంగా మారి ఆమెను తన భుజాలపై వేసుకుని పారిపోవడానికి ప్రయత్నించగా
ఆమెకు ప్రసవం జరిగి మగ పిల్లవాడు జన్మిస్తాడు
అతనే చ్యవనడు, అత్యంత శక్తి మంతుడు
ఆ బాలుడు కోపంతో పులోమున్ని చూడగానె, మంటలలో పులోముడు కాలిపోతాడు.
అప్పుడు పులోమ ఆ పిల్లవాని తీసుకొని ఆశ్రమానికి పోయి జరిగిందంతా భృగువు కి చెప్తుంది.
భృగువు కోపంతో నీ గురించి ఎవరు చెప్పారు అని అడుగుగా అగ్నిదేవుడు చెప్పాడు అని పులోమ చెప్తుంది.
అగ్నిదేవుడు నేను అబద్ధం చెప్పిన పాపం చుట్టుకుంటుందని నిజం చెప్పాను అని
పలుకగా భృగువు " ఇక నుండి నువ్వు సర్వభక్షకునివి అగుదువు" అని శపిస్తాడు.
అప్పుడు అగ్నిదేవుడు "నేను సర్వభక్షకున్ని అయిన, దేవతలకు హవిస్సులు ఎలా తెసుకెళ్ళలి" అని, తన మంటలను ఆపివేస్తాడు.
ఇక హోమాలు, దేవతలకు హవిస్సులు లేకపోవడంతో బ్రహ్మదేవుడు అగ్ని దగ్గరికి వచ్చి
"ఓ అగ్నిదేవా, భృగువు శాపం ప్రకారం నువ్వు సర్వభక్షకునివే,
కానీ నీ పవిత్రత పోలేదు కావున నువ్వు ఎప్పటిలాగే దేవతలకు హవిస్సులు చేరవేస్తూండు"
అని చెప్పగా అగ్నిదేవుడు అంగీకరిస్తాడు
ఇంతటి శక్తి మంతుడు ఆ భృగు మహర్షి అంతే కాక
భగవద్గీతలో శ్రీ కృష్ణ పరబ్రహ్మ భృగువు గురించి ఇలా పలికెను
శ్లో: మహర్షీణాం భృగురహం గిరామస్మ్యక మక్షరం!
యజ్ఞానాం జపయజ్ఞోస్మి స్థావరాణాం హిమాలయం!!
మహర్షులలో భృగుమహర్షిని నేనే
అక్షరములలో ఓంకారమును నేనే
యజ్ఞములలో జపయజ్ఞము నేనే
స్థావరములలో హిమాలయమును నేనే యని పరమాత్మ పలికెను
అనగా శ్రీ మహా విష్ణువే "భృగు మహర్షి" యని అవగతమవుతున్నది
తన తపఃశక్తిచే తన పాదమునఒక నేత్రం మొలిచేలా చేసుకున్నమహా విశిష్టత కలిగిన మహాత్ముడు భృగు మహర్షి
ఆందువల్ల త్రిమూర్తులను పరీక్ష జేయగల కార్యమాయన మాత్రమే నిర్వర్తింపగలడు అని నిశ్చయించినారు
తక్కిన మునులు కూడా "భృగువును పంపినచో పని చక్కబడును" అని ఏకీభవించిన వారయి వారి ఆమోదమును తెలిపిరి.
భృగువు తన పై బెట్టిన దుష్కర కార్యసాధనకై వారి వద్ద శెలవు గైకొని వెడలినాడు..
నిత్యనిర్మల గోవిందా, నీలమేఘశ్యామా గోవిందా, పురాణపురుష గోవిందా, పుండరికాక్ష గోవిందాబీ
గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా, గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా.
శ్రీవేంకటేశ్వరునిదివ్య లీలల లో మరికొన్ని తదుపరి సంపుటిలో తెలుసుకుందాం.

# విజయవాడ కనకదుర్గమ్మ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెజవాడ కనకదుర్గమ్మ కొలువైన (ఇంద్రకీలాద్రి) శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం. అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకి.. అమ్మలగన్న అమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. ఇక్కడ శ్రీచక్ర అధిష్ఠాన దేవత దుర్గమ్మగా వెలసింది! కోరినవారికి వరాలిచ్చే కొంగు బంగారంగా 'బెజవాడ కనకదుర్గ'గా వాసికెక్కింది. ఈ దుర్గ గుడి క్షేత్ర పాలకుడు.. ఆంజనేయస్వామి. అందుకే ఇక్కడికొచ్చే భక్తులు ముందుగా హనుమను దర్శించుకొని.. ఆపై అమ్మవారిని.. మల్లేశ్వరస్వామివారిని దర్శించుకుని.. ఆశీస్సులు పొందుతుంటారు.

**ఇంద్రకీలాద్రి స్థలపురాణం**

త్రైలోక్యమాత.. దుర్గాదేవి లోకకంటకుడైన మహిషాసురుడిని సంహరించిన అనంతరం.. ఇంద్రాది దేవతల కోరికపై పరమ పవిత్రమైన ఇంద్రకీలాద్రి మీద మహామహిమాన్వితమైన మహిషాసుర మర్దిని రూపంలోనే స్వయంభువుగా వెలసింది. ఇక్కడే 12వ శతాబ్దంలో విష్ణువర్ధన మహారాజు అమ్మవారిని కొలిచినట్లు శాసనాలు చెబుతున్నాయి. విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీకృష్ణ దేవరాయలు అమ్మవారిని దర్శించుకున్నట్లు చరిత్రలో ఉంది. ఉగ్ర స్వరూపిణిగా ఉన్న అమ్మవారిని శంకరాచార్యులు దర్శించుకుని శ్రీచక్రం వేసి శాంతి స్వరూపిణిగా మార్చారని స్థలపురాణంలో ఉంది.పరిసరాల్లోని ఉపాలయాలు: ఇంద్రకీలాద్రిపై అమ్మవారి ఆలయంతో పాటు మల్లేశ్వరాలయం, క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి ఆలయం, సుబ్రహ్మణ్యేశ్వరాలయం, నటరాజస్వామి ఆలయం ఉన్నాయి. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ఈ ఆలయాలను సందర్శించి భక్తితో పూజలు చేస్తారు.

**దర్శన సమయాలు**

వేకువజామున 4 గంటల నుంచి 9 గంటల వరకు అమ్మవారిని దర్శనం చేసుకోవచ్చు. మధ్యాహ్నం భోగం సమయంలో కాసేపు దర్శనాన్ని నిలిపివేస్తారు.

ఆలయంలో చేసే ప్రధాన పూజలు: ఇంద్రకీలాద్రిపై ఖడ్గమాల, లక్ష కుంకుమార్చన, స్వర్ణపుష్పాలతో అర్చన, శ్రీ చక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం ప్రధానపూజలు.

ఖడ్గమాల పూజ తెల్లవారుజామున 4.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ సేవలో పాల్గొనే భక్తులు రూ. 516 చెల్లించి వేకువజామున 4 గంటలకు ఆలయానికి చేరుకోవాలి. రెండుగంటల పాటు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈ పూజ జరుగుతుంది. ఒక టిక్కెట్టుపై దంపతులను అనుమతిస్తారు.

మిగతా పూజలకూ రుసుం.. రూ. 516 మాత్రమే. ఈ పూజలు ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు జరుగుతాయి. ఒక టిక్కెట్టుపై దంపతులు పాల్గొనవచ్చు. ఈ పూజల కోసం ఉదయం 8 గంటలకే ఆలయానికి చేరుకోవాలి. ప్రధానమైన పూజల్లో స్వర్ణపుష్ప పూజ ఒకటి. ప్రతి గురువారం సాయంత్రం 5.15 గంటల నుంచి 6.30 గంటల వరకు అమ్మవారి అంతరాలయంలో 108 స్వర్ణపుష్పాలతో జరిగే ఈ పూజలో భక్తులు రూ. 2,500 చెల్లించి పాల్గొనవచ్చు. కేవలం ఏడు టిక్కెట్లు మాత్రమే ఇస్తారు.

రోజూ సాయంత్రం 6 గంటల నుంచి 6.30 గంటల వరకు హారతుల సమయం. ఈ సమయంలో అమ్మవారి హారతులు తిలకించేందుకు రూ. 200 టిక్కెట్టు తీసుకుంటే.. ఒక టిక్కెట్టుపై ఇద్దరు చొప్పున అనుమతిస్తారు. స్థలాభావం కారణంగా కేవలం 20 టిక్కెట్లు మాత్రమే రోజూ సాయంత్రం 4 గంటల నుంచి దేవస్థానం అధికారులు కౌంటరులో విక్రయిస్తారు. దసరా ఉత్సవాలు, భవానీదీక్షలు, బ్రహ్మోత్సవాల సమయంలో కాకుండా ఈ పూజలు నిర్వహించుకోవచ్చు. పూజలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి శేషవస్త్రం, రవిక, లడ్డూప్రసాదం అందజేస్తారు.

దేవస్థానంలో నిర్వహించే పూజలు: ఇంద్రకీలాద్రిపై దేవస్థానంలో పరిమిత దినాల్లో నిర్వహించే ప్రత్యేక పూజల్లో భక్తులు ఉచితంగా పాల్గొనవచ్చు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు దర్బారు సేవ, ఆదివారం సాయంత్రం 7 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక సేవలు జరుగుతాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు కృష్ణానదీ తీరాన దుర్గాఘాట్‌లో కృష్ణమ్మకు పంచహారతులు ఇస్తారు. ఈ హారతులను భక్తులంతా తిలకించవచ్చు. దసరా రోజుల్లో భవానీలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తారు.

అన్నప్రసాద వితరణ: 1991 నుంచి ఇంద్రకీలాద్రిని దర్శించుకునే భక్తులకు శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తోన్నారు. భక్తులు అందించిన విరాళాలను బ్యాంకుల్లో డిపాజిట్ చేసి వాటిపై వచ్చే ఆదాయంతో రోజూ 5 వేల మందికి ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అన్నప్రసాద వితరణ చేస్తున్నారు.

రవాణా సౌకర్యాలు: విజయవాడ.. రైలు.. రోడ్డు.. విమాన మార్గాల్లో అనుసంధానమై వుంది. కోల్‌కతా- చెన్నై జాతీయరహదారిపై ఉన్న నేపథ్యంలో విజయవాడకు దేశం నలుమూలల నుంచి రోడ్డుమార్గంలో చేరడం చాలా సులభం. ఆపై ఇక్కడి పండిట్ నెహ్రూ సెంట్రల్ బస్‌స్టేషన్ నుంచి ఇంద్రకీలాద్రిపైకి ప్రతి 10 నిమిషాలకో సిటీ/ మెట్రో బస్సు చొప్పున ఉన్నాయి. అలాగే ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయి. సొంత వాహనాల ద్వారా అమ్మవారి సన్నిధికి చేరుకోవచ్చు. అలాగే విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ మెట్రో బస్సులతో పాటు ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు విస్తృతంగా లభిస్తాయి. గన్నవరం విమానాశ్రయం ద్వారా కూడా సుదూర ప్రాంతాల వారు సులభంగా విజయవాడ- ఇంద్రకీలాద్రిని చేరవచ్చు.వసతి సౌకర్యం: ఇంద్రకీలాద్రిపై మేడపాటి గెస్ట్‌హౌస్.. ఇంద్రకీలాద్రి గెస్ట్‌హౌస్‌ల్లో కలిపి మొత్తం (ఏసీ.. నాన్ ఏసీ) 55 గదులు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. వీటిని రోజుకు కనిష్ఠంగా రూ. 500 నుంచి గరిష్ఠంగా రూ. 1200 చొప్పున రుసుంతో కేటాయిస్తారు. ఇవి కాకుండా విజయవాడ నగరంలో పలు ప్రభుత్వ.. ప్రైవేటు వసతిగృహాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో వసతి గురించి భక్తులు ఇబ్బంది పడాల్సిన పనిలేదు. మరిన్ని వివరాలకు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం వెబ్‌సైట్‌ను చూడవచ్చు.

# కాలభైరవుడు ఎవరు? శివాలయం బయట ఎందుకు ఉంటాడు?

**కాలభైరవుడిని పరమేశ్వరుడి పరిపూర్ణ అవతారంగా భావిస్తారు. బ్రహ్మవిష్ణువులను ఆవహించిన అజ్ఞానాన్ని తొలగించడానికి రుద్రుడి భృకుటిలోంచి పుట్టిన ఆ మహాశక్తిమంతుడు... దుష్టశిక్షకుడిగా, గ్రహపీడల్ని తొలగించే దేవుడిగా పూజలు అందుకుంటున్నాడు. వారణాసికి కాలభైరవుడే క్షేత్రపాలకుడు.**



**భైరవః పూర్ణ రూపోహి శంకరస్యపరాత్మనః**
**మూఢాస్తంవై నజానంతి మోహితాశ్శివమాయయా**

.అంటుంది శతరుద్రసంహితం. శివపురాణమూ, కాశీఖండమూ కాలభైరవుడి గొప్పదనాన్ని కొనియాడాయి. భైరవుడిని స్మరించుకోవడానికైనా ఓ యోగం ఉండాలంటారు. పక్కనే కాలభైరవక్షేత్రం ఉన్నా చాలా సందర్భాల్లో మనం పట్టించుకోం. లోపలికెళ్లాలన్న ఆలోచనా రాదు. అందుకో కారణం ఉందంటారు ఆధ్యాత్మికవేత్తలు. పరమశివుడు మనల్ని ఓరకమైన మాయాలో పడేస్తాడట. దీంతో... కాలభైరవుడి మహత్తును అర్థం చేసుకోలేకపోతామట. ఆ మాయాపొర తొలగిననాడు... పరమేశ్వరుడి పూర్ణాంశ అయిన కాలభైరవుడు కళ్ళెదుట దర్శనమిస్తాడు. కాలభైరవ ఉపాసన ప్రాచీనమైంది. భైరవుడిని పూజిస్తే గ్రహ దోషాలూ, అపమృత్యు గండాలూ తొలగిపోతాయనీ ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయనీ మంత్రశాస్త్రం చెబుతోంది. కాశీ మహానగరం, ఉజ్జయిని తదితర ప్రాచీన క్షేత్రాల్లో కాలభైరవుడి ఆలయాలున్నాయి.

**ఎవరీ కాలభైరవుడు...**

శివపురాణంలో కాలభైరవ వృత్తాంతం ఉంది. ఓసారి మహర్షులకు ఈశ్వర తత్వాన్ని అర్థం చేసుకోవాలన్న జిజ్ఞాస కలిగింది. ఎవరు చెబుతారా అని ఆలోచించారు. సృష్టికర్తను మించిన బ్రహ్మజ్ఞాని ఎవరుంటారు? నేరుగా బ్రహ్మ తపస్సు చేసుకుంటున్న మేరు పర్వతానికి వెళ్లారు. బ్రహ్మదేవుడు కూడా ఆ నిగూఢ రహస్యాన్ని తప్పక బోధిస్తానని మాటిచ్చాడు. అంతలోనే...సృష్టికర్త చుట్టూ ఓ మాయాపొరను సృష్టించాడు పరమేశ్వరుడు. దీంతో, మనసులో ఏ మూలనో ఉన్న అహంకారం బయటికొచ్చింది. 'పిచ్చి మహర్షులూ! పరమతత్వం గురించి చెప్పేదేముంది? నేనే ఆ మహాతత్వాన్ని. స్వయంభువును నేను. విధాతను నేను. సృష్టిస్థితిలయ కారకుడినీ నేను. మీ ప్రశ్నకు జవాబు కూడా నేనే..' అంటూ ప్రగల్భాలు పలికాడు. అక్కడే ఉన్న విష్ణుమూర్తికి ఆ మాటలు వినిపించాయి. మాయకే మాయలు నేర్పగలిగిన విష్ణుమూర్తిని కూడా మాయాపొర కమ్మేసింది. 'కాదుకాదు...నేనే గొప్ప' అంటూ వాదానికి దిగాడు. ఇద్దరూ కలసి వేదాల దగ్గరికెళ్లారు. వేదాలు పురుషరూపాన్ని ధరించి 'యదంతస్థాని భూతాని యత్సర్వం ప్రవర్తరే...' - సకల ప్రాణుల్నీ తనలో లీనం చేసుకున్నవాడైన రుద్రుడే పరమతత్వం అంటూ ఆ వేదపురుషుడు పరమేశ్వరుడిని కొనియాడాడు. ఓంకారం కూడా శివుడే సర్వేశ్వరుడని నిర్ధారించింది. అంతలోనే...దివ్యతేజస్సుతో ముక్కంటి ప్రత్యక్షం అయ్యాడు. ఆ ఆకారాన్ని చూసి బ్రహ్మ ఐదో తల ఫక్కున నవ్వింది. దీంతో శివుడు ఆగ్రహంతో వూగిపోయాడు. భృకుటి ముడిపడింది. అందులోంచి భయంకరమైన ఆకారంతో ఓ కాలపురుషుడు ఆవిర్భవించాడు. అతడే కాలభైరవుడు. భయంకరంగా ఉంటాడు కాబట్టి భైరవుడన్న పేరొచ్చింది. పాపాల్ని పరిహరించేవాడిగా 'పాపభక్షు' అయ్యాడు. కాలభైరవుడికి కాశీనగరం మీద ఆధిపత్యాన్ని ప్రసాదించాడు మహాదేవుడు. శివుడి ఆదేశాన్ని అనుసరించి ...తన వేలిగోటితో బ్రహ్మ ఐదో తలను తెగ నరికేశాడు కాలభైరవుడు. కానీ, ఆ తల కిందపడిపోకుండా భైరవుడి చేతికి అంటుకుపోయింది. అంతలోనే విష్ణువు చుట్టూ తిరుగుతున్న మాయ కూడా తొలగింది. శివతత్వాన్ని నోరారా మెచ్చుకున్నాడు. దీంతో, నాగభూషణుడు శాంతించి విష్ణుమూర్తిని ఆలింగనం చేసుకున్నాడు. చేతికి అంటుకున్న బ్రహ్మకపాలాన్ని మాత్రం కాలభైరవుడు వదిలించుకోలేకపోయాడు. ముల్లోకాలూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది. కాశీనగరంలో కాలుపెట్టగానే, మహాద్భుతం జరిగినట్టు...కపాలం వూడిపడింది. దీంతో కాలభైరవుడు ఆనంద తాండవం చేశాడు. కాశీక్షేత్రంలోని ఆ ప్రాంతమే 'కపాలమోచన' దివ్యతీర్థంగా ప్రసిద్ధమైంది. ఇక్కడ పితృదేవతలకు తర్పణాలు ఇస్తారు. ఈ తీర్థానికి ఎదురుగా కాలభైరవుడు కొలువుదీరాడు. స్థానికులు 'లాట్ భైరవ' అని పిలుచుకుంటారు. ఈ క్షేత్రంలో మహాభైరవాష్టమిని ఘనంగా జరుపుతారు. కార్తికమాసంలోని కృష్ణపక్ష అష్టమినే...కాలాష్టమిగా, కాలభైరవ జయంతిగా జరుపుకుంటారు. మార్గశిర కృష్ణపక్ష అష్టమిని మహాభైరవాష్టమిగా నిర్వహించుకునే వారూ ఉన్నారు. ఆ రోజు కాలభైరవుడి సన్నిధిలో జాగరణ చేస్తారు.

పరమశివుడి ఆదేశం ప్రకారం...కాలభైరవుడే కాశీ క్షేత్రాధిపతి. ఏ ఆలయానికి వెళ్లినా ముందుగా క్షేత్ర పాలకుడిని సందర్శించుకోవడం ఆచారం. ఇక్కడ అష్టభైరవుల ఆలయాలున్నాయి. విశ్వనాథుడి ఆలయానికి కొద్దిదూరంలో కాలభైరవమూర్తి దర్శనమిస్తాడు. రకరకాల భయాలతో బాధపడేవారు ఇక్కడ రక్షరేకులు కట్టించుకుంటారు. దేవుడికి నైవేద్యంగా మద్యాన్ని సమర్పిచడం ఈ క్షేత్ర ప్రత్యేకత. మణికర్ణికాఘాట్ ప్రాంతంలో కాలభైరవుడిని మశాన్ (శ్మశాన)బాబాగా కొలుస్తారు. ఉజ్జయినిలో వెలసిన కాలభైరవుడు కూడా మహాశక్తిమంతుడని భక్తుల విశ్వాసం. దిల్లీ నగరంలోనూ కాలభైరవ క్షేత్రం ఒకటుంది.

# నిమ్మ పూత దశలో పాటించవలసిన మెళకువలు.!




భారతదేశంలో పండ్ల తోటల సాగులో మామిడి, అరటి తరువాత నిమ్మజాతి పంటలు మూడవ స్థానంలో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో నిమ్మ తోటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగవుతున్నాయి. ఈ తోటల్లో మొక్కలకు నీటిని ఎప్పుడు పడితే అప్పుడు అందించడం వల్ల సరైన సమయంలో చెట్లు పూతకు రావడం లేదు అంతేకాకుండా పూతదశలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పండ్లు సరైన రంగు లేకుండా పక్వానికి రాకుండా అవుతుంది.

కాబట్టి రైతులు అధిక దిగుబడిని సాధించడానికి పూత దశలో కొన్ని ముఖ్యమైన యాజమాన్య పద్ధతులను చేపట్టాలి.

సహజంగా నిమ్మజాతి మొక్కలు సంవత్సరం పొడువున పూతను అందిస్తాయి. కానీ అల చేయటం వలన రైతులకు సరైన దిగుబడులు అందవు. కావున ఒక సీజన్ లో మాత్రమే అధిక దిగుబడులను పొందుట కొరకు మొక్కలో ఒత్తిడి పెంచి పూతను తీసుకురావాల్సిన అవసరం వుంది. తెలుగు రాష్ట్రాల్లో నిమ్మజాతి మొక్కలు మూడు కాలాల్లో పూతకు వస్తాయి. జనవరి – ఫిబ్రవరి (అంబె బహార్ ) జూన్ (మ్రిగ్ బహార్) మరియు అక్టోబర్ (హస్త బహార్) లో పూతకు వస్తాయి. పూత బాగా రావడానికి బహార్ ట్రీట్ మెంట్ రైతులకు ఉపయోగపడుతుంది. కావున జనవరి– ఫిబ్రవరి లో ఎక్కువ పూత కోసం నవంబర్– డిసెంబర్ మాసంలో మొక్కలను నీటి ఎద్దడికి గురి చేయాలి. ఇందుకుగాను నీటి తడులను తగ్గించి డిసెంబర్ మాసంలో పూర్తిగా నీటిని ఆపివేయటం వలన ఆకులు రాలిపోయి పెరుగుదల నియంత్రిస్తుంది. దీని వల్ల చెట్టు నిద్రావస్థలోకి వెళ్లి ఆ తర్వాత అనుకూల పరిస్థితులు వచ్చినపుడు ఎన్నుకున్న సీజన్ బట్టి పిందెలు వస్తుంటాయి. ఆ తరువాత డిసెంబర్ చివరిలో పాదులు చేసి, మట్టి 10 సెం.మీ లోతులో గుల్ల చేసి, 30 కిలోల పశువుల ఎరువు, 500 గ్రా 20:20:0:13, 500 గ్రా యూరియా, 400 గ్రా మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను అందించి నీరు కట్టిన యెడల పూత బాగా వస్తుంది. వేసవిలో అధిక దిగుబడులను పొందడానికి జూన్ లో 50 పి.పి.యం జిబ్బరెల్లిక్ ఆమ్లాన్ని సెప్టెంబర్ లో 1000 పి.పి.యం సైకోసెల్ ద్రావణాన్ని ఆ తర్వాత అక్టోబర్ మాసంలో పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని (10 గ్రా/లీ) పిచికారి చేయాలి.

ఇగురు వచ్చిన 10 –15 రోజులకు సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని జింక్ సల్ఫేట్ 5 గ్రా. మాంగనీస్2 గ్రా, మెగ్నీషియం సల్ఫేట్ 2 గ్రా, ఫెర్రస్ సల్ఫేట్ 2 గ్రా, కాపర్ సల్ఫేట్ 3 గ్రా. బోరాక్స్ 1 గ్రా, యూరియా 10 గ్రా, చొప్పున లీటర్ నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. ఇలా చేయడం వలన పల్లాకు వ్యాధిని నివారించవచ్చును.

పిందె బఠాణి సైజులో ఉన్నప్పుడు 1 మి.లీ ప్లానోఫిక్స్ 4.5 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. కాయ పెరిగే దశలో 2 కిలోల వేపపిండి, 300 గ్రా. యూరియా, 350 గ్రా మ్యురేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను చెట్టు ఒక్కింటికి వేసి నీటిని అందించాలి. నిమ్మ కాయ గోళీకాయ పరిమాణంలో ఉన్నప్పుడు మంకు ఆశించకుండా నీటిలో కరిగే గంధకం 3 గ్రా. లీ . లేదా ప్రొపర్ గైట్ 2 మి.లీ . లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఈ విధంగా పూత దశలో తగిన జాగ్రతలు తీసుకోవడం వల్ల రైతులు మంచి దిగుబడిని పొందవచ్చు.

# పెరుగుతున్న గోధుమల ధరలని నియంత్రించడని ప్రభుత్వం కొత్త ప్రయత్నాలు..



మన దేశంలో గోధుమ పంట ఎక్కువ శాతం రైతులు సాగు చేస్తున్నారు. ఈ సంవత్సరం ఎక్కువ వర్షాల కారణంగా పంట దిగుబడి, నాణ్యత తగ్గడంతో ప్రస్తుతం మన దేశంలో గోధుమల ధర పెరుగుతుంది. గత మూడు నెలల క్రితం ధర తక్కువగా ఉండటంతో, ఎక్కువ శాతం రైతులు తాము పండించిన పంటని అమ్మకుండా నిల్వ ఉంచారు. ప్రభుత్వం కూడా రైతులకి సహాయం చేయడానికి నిల్వ పరిమితి 3000 టన్నులకి పెంచారు.

ప్రస్తుతం గోధుమ ధర పెరగడంతో రైతులు తమ పంటని అమ్ముకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ధరల పెరగడాన్ని నియంత్రించడానికి ప్రభుత్వం గోధుమల నిల్వ పరిమితిని తగ్గిస్తుంది. ప్రభుత్వం గోధుమల వ్యాపారులు, రైతుల కోసం గోధుమల నిల్వ పరిమితిని 2000 టన్నుల నుంచి 3000 టన్నుల వరకు ఈ సంవత్సరం జూన్ నెలలో పెంచారు.

కానీ ప్రస్తుతం పెరుగుతున్న ధరలు చూసి ప్రభుత్వం మళ్ళీ ఈ నిల్వ పరిమితిని 2000 టన్నులకి తగ్గించింది. దీని వల్ల వ్యాపారాలు, రైతులు, సామాన్యులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుతం గోధుమలు ఒక క్వింటాల్ ధర 2550 రూపాయలు ఉంది. మన దేశంలో గోధుమ పంట లభ్యత తగ్గడంతో రష్యా దేశం నుంచి దిగుమతి చేస్తున్నారు. గోధుమల నిల్వ సంస్థలు, గోధుమ స్టాక్ వ్యాపారాలు వారి దగ్గర ఉన్న నిల్వ శాతాన్ని ప్రతి రోజు ఈ పోర్టల్ లో నమోదు చేయాలి అని ప్రభుత్వం నిర్మాణం తీసుకుంది. ప్రతి శుక్రవారం ఈ పోర్టల్ సమాచారాన్ని నిత్యావసర వస్తువుల చట్టం తనిఖీ చేసి వ్యాపారుల పై చర్యలు తీసుకుంటారు. వ్యాపారాలు వారి పరిమితి కంటే ఎక్కువ స్టాక్ నిల్వ చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం స్టాక్ పరిమితిని పర్యవేక్షిస్తూనే ఉంటుంది. ధరలను నియంత్రించేందుకు, మార్కెట్‌లో అందుబాటులో ఉండేలా ఎక్కువ పరిశీలిస్తామని ప్రభుత్వం తెలిపింది.

# పనస పండు మరియు విత్తనాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు



పనస పండు పరిపక్వం చెందినప్పుడు ప్రజలు దీనిని తింటారు. అయినప్పటికీ పండు యొక్క తీపి గుజ్జును దాని అత్యంత పాడైపోయే స్వభావం వలన ఎక్కువ కాలం నిల్వ ఉంచలేరు. అందువల్ల, ప్రతి సంవత్సరం పండు పండిపోయిన తర్వాత అత్యధిక నష్టం వాటిల్లుతుంది.

ప్రస్తుతం, వివిధ ప్రభుత్వ పరిశోధనా కేంద్రాలు పనస నుండి విలువ ఆధారిత ఉత్పత్తుల ఉత్పత్తి ప్రోటోకాల్‌ను ప్రామాణీకరించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఇవన్నీ ప్రమాణం ప్రకారం ఉంటాయి. అందువల్ల వ్యవస్థాపకులు పనస నుండి విలువ ఆధారిత ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి చిన్న-స్థాయి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించవచ్చు.

**పనసతో విలువ ఆధారిత ఉత్పత్తులు :** పనస తొనలు, విత్తనాలను ఉపయోగించి వివిధ విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయవచ్చును. అందులో ముఖ్యంగా పనస పచ్చడి, పనస అప్పడాలు, పనస చిప్స్, జామ్, స్క్వాష్, గుజ్జు, హల్వా, భజ్జీ,తొనల పొడి, చాక్లెట్స్, పనస తాండ్ర మొదలుగు వస్తువులు తయారు చేసే విధానం గురుంచి తెలుసుకుందాం.

**1. పనస పచ్చడి :**

**కావాల్సిన పదార్థాలు :**

పనస పండు (సగం పక్వానికి వచ్చింది)– 1 కిలో
వెల్లుల్లి – 100 గ్రా.
అల్లం – 100 గ్రా.
పచ్చిమిర్చి – 100 గ్రా.
శనగపిండి / శెనగపిండి – 50 గ్రా.
ఎండుమిర్చి – 2 టేబుల్ స్పూన్లు
ధనియాల పొడి – 1 టీ స్పూను
కరివేపాకు – 2–3 రెబ్బలు
నూనె – 1/2 లీటరు
వెనిగర్ – 200 మి.లీ
ఆవాలు పొడి – 2 టీస్పూన్లు
జీలకర్ర – 1 టేబుల్ స్పూన్
మెంతులు – 1 టేబుల్ స్పూన్
ఉప్పు – రుచికి తగినంత
పంచదార – రుచికి తగినంత.

పూర్తిగా పరిపక్వత చెందని పనస పండును ఎంచుకొని. ఆకుపచ్చని (బాహ్య రిండ్) తొలగించాలి, తర్వాత పనస పండును విత్తనాలతో పాటు పెద్ద ముక్కలుగా కట్ చేసుకోవాలి. పనస ముక్కలను మరుగుతున్న నీటిలో మెత్తబడే వరకు ఉడికించాలి. పనస ముక్కలను వడకట్టి, వాటి పైన ఉప్పు చల్లి,ఒక ప్లేట్ లో ఆరబెట్టి పక్కన పెట్టి చల్లార్చుకోవాలి. బాణలిలో 2–3 టీస్పూన్ల నూనె వేడి చేసి అందులో ఆవాలు, సోంపు, మెంతులు, వేయించాలి. వేయించిన మసాలా దినుసులను చల్లార్చి మెత్తగా పొడి చేసుకోవాలి. వెడల్పాటి బాణిలో నూనె వేడిచేసి పసుపు, కారం, ఇంగువ వేసి వేయించాలి. స్టవ్ ఆఫ్ చేసి పైన గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని వేయాలి. నూనె చల్లారిన తర్వాత, ఎండిన పనస ముక్కలు వేసి, తరువాత వెనిగర్ వేసి బాగా మిక్స్ చేసి శుభ్రమైన డ్రై స్టెరిల్కైజ్డ్ బాటిల్‌లో భద్రపరుచుకోవాలి.

# కొర్ర సాగు మేల్కైన యాజమాన్య పద్ధతులు.!



చిరుధాన్యపు పంటలలో కొర్ర ప్రధానమైనది మరియు నేటి జీవన శైలిలో పౌష్టికాహారంలో ముఖ్య పాత్రను పోషిస్తుంది. ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో వర్షాధార మెట్టసాగుకు అనుకూలమైన పంట. కొర్ర సాగు వల్ల రైతుకు ఆహార, పోషక మరియు ఆదాయ భద్రతతో పాటు పర్యావరణ సంరక్షణ మరియు వినియోగదారునికి ఆరోగ్య భద్రత కూడా సమకూరుతుంది. రెండు తెలుగు రాష్ట్రాలు కొర్రసాగు చేయడంలో ముందంజలో ఉన్నప్పటకీ సరాసరి సగటు దిగుబడి తక్కువగా ఉంది. కావున స్థానికంగా ఉపయోగిస్తున్న సాధారణ రకాలకు బదులుగా నూతన వంగడా లను మరియు మెట్టసాగులో మంచి మెళకువలు పాటిస్తే కొర్రలో అధిక దిగుబడులను మరియు నిఖర ఆదాయం పొందవచ్చు.

**నేలలు :** తేలిక నుండి మధ్యరకం నేలలు బాగా అనుకూలమైనవి. మురుగు నీటి పారుదల సౌకర్యం గల నల్లరేగడి నేలలు కూడా అనుకూలం.

**నేలల తయారీ :** నేలను 2–3 సార్లు మెత్తగా దుక్కి చేసి చదును చేసుకొని విత్తటానికి నేలను సిద్ధం చేసుకోవాలి.

**విత్తే సమయం :** సాధారణంగా కొర్రను వర్షధారపు పంటగా జూన్, జూల్కై మాసంలో విత్తుకోవచ్చు. కాని ఖరీఫ్ వర్షాలు ఆలస్యంగా కురిసినప్పుడు కొర్ర ఒక ప్రత్యామ్నాయ పంటగా ఆగష్టు రెండవ పక్షంలో కూడా విత్తుకొని మంచి దిగుబడులు పొందవచ్చు. వేసవి పంటగా అయితే జనవరి మాసంలో విత్తుకోవచ్చు.

**విత్తన మోతాదు :** సరాసరి ఒక ఎకరాకు వరుసల్లో నాటడానికి 2 కిలోల విత్తనము మరియు వెదజల్లుటకు 4–7 కిలోల విత్తనము సరిపోతుంది. విత్తనం చల్లిన తరువాత బల్లతోగాని, చెట్టుకొమ్మతోగాని, నేలను చదును చేయాలి. లేనిచో విత్తనానికి తగినంత తేమ లభించక మొలకశాతం తగ్గుతుంది.

**విత్తన శుద్ధి :** కిలో విత్తనానికి 3 గ్రా. థైరామ్ లేదా మాంకోజెబ్ లేదా 2 గ్రా. ట్రైసైక్లోజోల్‌తో విత్తనశుద్ధి చేసుకొన్నట్లయితే విత్తనాల ద్వారా సంక్రమించే శిలీంద్రాలు రాకుండా కాపాడుకోవచ్చు మరియు లేత దశలో మొక్కలను తెగులు బారినుండి కాపాడుకోవచ్చు.

**విత్తే పద్ధతి :** వరుసలకు మధ్య 22.5 సెం.మీ., మొక్కల మధ్య 7.5 సెం.మీ. దూరం ఉండేటట్లు సుమారు 2.0 సెం.మీ. లోతులో విత్తనం గొర్రుతో విత్తుకోవాలి. లోతులో పడిన విత్తనం మొలకెత్తకుండా కుళ్ళి చనిపోతుంది. అవసరం మేరకు విత్తిన రెండు వారాల లోపు ఒత్తు మొక్కలను తీసి, లేనిచోట నాటుకోవాలి. ఎకరాకు 2 లక్షల 37 వేల మొక్కలు ఉండేటట్లు చూసుకోవాలి.

పనస పండు మరియు విత్తనాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు

**ఎరువులు :** ఎకరాకు 4 టన్నుల పశువుల ఎరువు వేసి ఆఖరి దుక్కిలో కలియదున్నాలి. ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఆఖరి దుక్కిలో వేయాలి. అలాగే 16 కిలోల యూరియాను విత్తనాలను విత్తే సమయంలో, 36 కిలోల యూరియాను 25–30 రోజుల తరువాత వేసినచో పంటకు కావలసిన నత్రజని, భాస్వరము అందుతాయి.

**అంతర పంటలు :**

కొర్ర :కంది/సోయాచిక్కుడు– 5:1, కొర్ర : వేరుశనగ–2:1 నిష్పత్తి.

**కలుపు నివారణ, అంతర కృషి :** విత్తిన రెండు వారాల లోపుగా ఒత్తు మొక్కలను తీసివేయాలి. విత్తిన 30 రోజుల వరకు పంట పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూడాలి లేదా ఐసోప్రోటూరోన్ 400 గ్రాములను 200 లీటరు నీటికి కలిపి విత్తిన వెంటనే లేదా 2 రోజుల లోపల తడిపై పిచికారి చేయాలి.

**నీటి యాజమాన్యం :** కొర్ర వర్షాధారపు పంట అయినప్పటికీ, బెట్ట సమయంలో / వేసవి సాగులో 2–3 తేలికపాటి తడులు ఇవ్వాలి, పంట పిలకలు వేసే దశలో (విత్తిన 30–35 రోజుల తరువాత) గింజ గట్టిపడే దశలో (విత్తిన 55–60 రోజులలో) నీటి తడి ఇచ్చినప్పుడు అధిక దిగుబడులు సాధించవచ్చు.

**సస్యరక్షణ :** కాండం తొలుచు పురుగు : ఈ పురుగు కాండాన్ని తొలచటం వలన మొక్కలు సరిగా ఎదగక చనిపోతాయి. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు ఎకరానికి 8 కిలోలు చొప్పున నీటి తడి ముందు వేసినచో మంచి ఫలితం ఉంటుంది. లేదా థయోడికార్బ్ 1 గ్రా. లేదా క్లోరాంట్రినిలిప్రోల్ 18.5% ఎస్.సి. 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**ఆర్మీ వార్మ్ :** దీని లద్దె పురుగులు మొక్కలు పెరిగే దశలో ఆకులను, వెన్నులను కొరికి తినివేస్తాయి. దీని నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 5% ఎస్.జి. 0.4 గ్రా. లేదా స్పైనోసాడ్ 45% ఎస్.సి. 0.3 మి.లీ. లేదా క్లోరాంట్రినిలిప్రోల్ 18.5% ఎస్.సి. 0.3 మి.లీ. లేదా సైనిటోరమ్ 11.7% ఎస్.సి. 0.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**తుప్పు తెగులు :** ఈ తెగులు ఒక రకమైన శిలీంధ్రం వలన కలుగుతుంది. ఆకుల రెండు వైపులా గోధుమ రంగు కలిగిన చిన్న, చిన్న ఉబ్బెత్తు మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చలు ఆకుతొడిమ మరియు కాండం మీద కూడా ఏర్పడతాయి. ఈ మచ్చలు ఎక్కువైన ఎడల ఆకులు ఎండిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 2.5 గ్రా. మాంకోజెట్ కలిపి పైరు పై తెగులు కనిపించిన వెంటనే పిచికారి చేయాలి.

**అగ్గి తెగులు :** ఎదిగిన మొక్కల ఆకులపై నూలు కండె ఆకారంలో మచ్చలు ఏర్పడతాయి, ఇవి ఆకులు అంతటా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. కంకి కాడపై మచ్చలు ఏర్పడినప్పుడు కాడ విరిగి, కంకిలో తాలు గింజలు ఏర్పడతాయి. దీని నివారణకు కాప్టాన్ లేక థైరామ్ (3 గ్రా./ కిలో విత్తనాలకు) కలిపి విత్తనశుద్ధి చేయాలి లీటరు. నీటికి కార్బెండిజమ్ 1 గ్రా. లేదా ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా./లీటరు లేదా మాంకోజెబ్ 2.5 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి.

**వెర్రికంకి తెగులు :** తేమతో కూడిన వాతావరణంలో ఆకుల అడుగువైపున బూజులాంటి శిలీంధ్రం పెరుగుదల కనిపిస్తుంది. అట్టి ఆకులు ఎండి పీలికలుగా కనిపిస్తాయి. మొవ్వులోని ఆకులు సరిగా విచ్చుకోవు. మొక్క నుండి బయటకు వచ్చిన కంకులు గింజల ప్రదేశంలో ఆకుపచ్చని ఆకుల మాదిరిగా మారి కనిపిస్తాయి. దీని నివారణకు 3 గ్రా. థైరామ్ లేదా 3 గ్రా. కాప్టాన్ లేదా 3 గ్రా. మెటలాక్సిల్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. మెటలాక్సిల్ 1 గ్రా. లేదా మాంకోజెబ్ 2.5 గ్రా. లీటరు నీటికి కలిపి పంటపై పిచికారి చేయాలి.

**పంట కోత, నూర్పిడి మరియు నిల్వ చేయటం :** పంట కోతకు వచ్చినప్పుడు కంకులలోని గింజ క్రింది భాగమును గమనించినట్లయితే ఒక చిన్న చుక్క కనిపిస్తుంది. మొక్కలలోని అధిక భాగం ఆకులు పసుపు వర్ణంలోకి మారి ఎండిపోయినట్లు కనిపిస్తుంది. కంకులను కోసి వేసిన ఒక వారం తర్వాత ఎండు మొక్కలను లేదా కట్టెను కోసి కుప్ప వేసుకొని పశుగ్రాసంగా వాడుకోవచ్చు. పంట కోసిన తర్వాత కొర్ర కంకులను 4–5 రోజులు ఆరబెట్టి గింజలను కంకుల నుంచి నూర్పిడి చేసే యంత్రం ద్వారా లేదా కర్రలతో కొట్టి గాని లేదా పశువులు/ ట్రాక్టరు నడపడం ద్వారా గాని గింజలను వేరే చేస్తారు. తర్వాత తూర్పార పట్టి గింజలను, పొట్టు, దుమ్ము, మట్టి వంటివి లేకుండా శుభ్రపరచాలి. ఈవిధంగా వచ్చిన ధాన్యం దీర్ఘకాలికంగా (6 నెలలు పైగా) నిల్వ చేసుకోవాలంటే గింజలోని తేమను 13–14 శాతం వచ్చే వరకు ఎండబెట్టిన తర్వాత గోనె సంచులలో నిల్వ చేసుకోవాలి.

# వర్షాభావ పరిస్థితుల్లో వివిధ పంటల్లో చేపట్టవలసిన మెల్కైన యాజమాన్య పద్ధతులు.!



తెలంగాణలో ఆగస్టులో దాదాపుగా అన్ని జిల్లాల్లో సాధారణ వర్షపాతంలో 50 శాతం పైగా లోటు వర్షపాతం నమోదయ్యింది. కావున ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం రాష్ట్రంలో బెట్ట, పొడి వాతావరణ పరిస్థితులు ఏర్పడడం వల్ల వివిధ పంటల్లో చీడ పీడలు మరియు తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది అదే విధంగా పూత, కాత దశలో ఉన్న పత్తి, మొక్కజొన్న మరియు శాఖీయ పెరుగుదశలో ఉన్న ఇతర వ్యవసాయ పంటల దిగుబడులపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉన్నందున రైతులు కొన్ని మెళకువలు పాటించాలి.

**రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :** మంచి దిగుబడులు రావడానికి పూత మరియు కాత దశలు కీలకం కావున పూత దశలో ఉన్న ప్రత్తి మరియు మొక్కజొన్నపంటలకి నీటి వసతి ఉన్న రైతులు నీటిని పొదుపుగా వాడుకుంటూ బిందు సేద్య పద్ధతిలోగాని, తుంపర సేద్య పద్ధతిలోగాని నీటి తడులు ఇవ్వాలి.. సాధారణ పద్ధతిలో కాలువల ద్వారా నీటి తడులు ఇచ్చే రైతులు చాలు విడిచి చాళ్ళలో నీటి తడులు ఇచ్చినట్లయితే కొంతవరకు నీటిని పొదుపు చేయడంతో పాటు అధిక విస్తీర్ణంలో పంటకి నీటి తడులు ఇవ్వడానికి అవకాశం కలుగుతుంది.. మొక్కజొన్న పంట నీటి ఎద్దడిని తట్టుకోదు కావున నీటి వసతి లేని రైతులు పంట దెబ్బతినకుండా పంటపై పైపాటుగా లీటరు నీటికి 10.0 శాతం డైఅమ్మోనియం ఫాస్ఫేట్‌ని 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.. బెట్ట పరిస్థితుల్లో ముఖ్యంగా పత్తి పంటలో రసంపీల్చు పురుగులైన తెల్లదోమ, తామర పురుగులు, పేనుబంక ఉధృతి అధికమయ్యే అవకాశం ఉంటుంది. కావున రైతులు ఉధృతిని బట్టి లీటరు నీటికి 0.2 శాతం ఎసిటామిప్రిడ్ లేదా 2.0 శాతం పిప్రోనిల్ లేదా 0.3 శాతం ఫ్లోనికామైడ్ వంటి మందులని మార్చి, మార్చి 10 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.. బెట్ట పరిస్థితుల్లో కాత దశలో ఉన్న పత్తి పంటలో గులాబీ రంగు పురుగు ఆశించడం వల్ల గుడ్డి పూలు ఏర్పడడం, కాయను ఆశిస్తే పత్తి నాణ్యత తగ్గే అవకాశం ఉంది కావున రైతులు పురుగు నష్ట పరిమితి దాటిన వెంటనే 5% వేప గింజల కాషాయం లేదా లీటరు నీటికి 5.0 శాతం వేపనూనెను (1500 పిపియం) పిచికారి చేయాలి. తరువాత పైపాటుగా లీటరు నీటికి 2.0 శాతం క్వినాల్ ఫాస్ లేదా 2.0 శాతం ప్రొఫెనోపాస్ లేదా 1.5 శాతం థయోడికార్బ్ లేదా 0.4 శాతం ఇమామెక్టిన్ బెంజోయెట్ మందుని పిచికారి చేయాలి.. బెట్ట వాతావరణ పరిస్థితుల్లో వరి పంటలో పచ్చదోమ మరియు ఆకుముడుత ఆశించే అవకాశం ఉంది కావున పచ్చదోమ నివారణకి లీటరు నీటికి 0.4 శాతం డైఫ్యూరాన్ లేదా 1.6 శాతం బ్యూప్రోజిన్ మందును మరియు ఆకుముడుత నివారణకి లీటరు నీటికి 2.0 శాతం కార్టాప్ హైడ్రాక్లోరైడ్ మందుని పిచికారి చేయాలి..

# మూగ బంధం







రోడ్డుమీద ఏ ప్రమాదమో జరిగి, తోటి మనుషులకు రక్తమోడుతున్నా తమదారిన తాము వెళ్లే రోజులివి. ఇక, జంతువులకు దిక్కెవరు? మహ్మద్ సుమ మాత్రం.. ఎక్కడ ఏ మూగ జీవికి ఇబ్బంది కలిగినా వెంటనే బయల్దేరి వచ్చేస్తారు. ఎక్కడ ఏ వన్యప్రాణిని అంగడి సరుకులా విక్రయిస్తున్నారని సమాచారం అందినా.. క్షణాల్లో వాలిపోతారు. నోరులేని జీవాలకు బాసటగా నిలుస్తారు. అధికారుల సహకారంతో అక్రమారుల ఆట కట్టిస్తారు.

మహబూబాబాద్‌లోని జగన్ కాలనీ సుమ చిరునామా. కన్నవారు మహ్మద్ సుభాని, సలీమ. ఇద్దరూ సమాజ సేవకులే. 'సృష్టిలోని ప్రతి ప్రాణికి మనిషితో సమానంగా జీవించే హక్కు ఉందని, వాటి స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒకరిదని నా తల్లిదండ్రులు తరచూ చెప్పేవారు. ఆ మాటలే నన్ను ఇటువైపు నడిపించాయి' అంటారామె. దిక్కులేని పిల్లికూనలు, గాలిపటం మాంజా తగిలి రెకలు విరిగిన రామ చిలుకలు, కుకల బారినపడిన గుడ్ల గూబలు, విద్యుదాఘాతానికి గురైన పావురాలు, రోడ్డు ప్రమాదంలో నడుము విరిగిన ఆవులు.. ఇలా ప్రమాదంలో ఉన్న ప్రతి జీవీ ఆమెకు ఆత్మబంధువే. పశు వైద్యుల సాయంతో చికిత్స అందించడంతో పాటు అవి పూర్తిగా కోలుకునే వరకూ ఆశ్రయం ఇస్తారు.

వన్యప్రాణుల విక్రయాలను నిలువరించి అక్రమారులను అటవీశాఖ అధికారులకు అప్పజెప్పిన సందర్భాలూ అనేకం. విదేశీ వలస పక్షులను, జల్మా జాతి పక్షులను, నక్షత్ర తాబేళ్లను కాపాడి వరంగల్ నగరంలోని వన విజ్ఞాన కేంద్రానికి తరలించిన ఘటనలూ ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సంచార పశు వైద్యశాల(1962) గురించీ విస్తృతంగా ప్రచారం చేస్తారు సుమ. ఆ చొరవలో భాగంగా మండల పరిధిలోని 21 గ్రామాలలో పాదయాత్ర చేపట్టారు. సుమ సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవంనాడు ఘనంగా సన్మానించింది.

# హిందీ చందనం!

పిల్లల కోసం పెద్దలు కథలు రాయడం ఎంత కష్టమో. పిల్లల కోసం పెద్దలు ఆ కథలు చదవడం కూడా అంతే కష్టం. అయితే, ఇష్టం ఉంటే ఏదీ కష్టం కాదని అంటున్నారు గజ్వేల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయిని డాక్టర్ సిరిసిల్ల చందన. పిల్లల పాఠాల కోసం కథలు చదువుతూ.. చివరికి ఆ కథలపైనే పరిశోధన చేసి డాక్టరేట్ సాధించారామె. హిందీ బాలసాహిత్యంపై తెలంగాణలో జరిగిన తొలి పరిశోధన ఇది. సాధనమున పనులు సమకూరు ధరలోన అన్న మాటను నిజం చేసిన చందన కథ ఇది..చిన్నప్పటి నుంచీ సాహిత్యం అంటే ఇష్టం. హిందీ కథల పుస్తకాలు, కామిక్స్ బాగా చదివేదాన్ని. నాన్న ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో వారెంట్ ఆఫీసర్‌గా పని చేసేవారు. తరచూ ట్రాన్స్‌ఫర్స్ ఉండేవి. బదిలీ ఉత్తర్వులు వచ్చిన ప్రతిసారీ ఊళ్లు మారేవాళ్లం. ఎంత దూరంలో ఉన్నా సరే.. తరచూ మా సొంతూరు సిరిసిల్లకు వచ్చేవాళ్లం. దీంతో రైలు ప్రయాణాలు ఎక్కువగా ఉండేవి. అదీ రెండుమూడు రోజుల సుదీర్ఘ యాత్రలే. రైల్వే స్టేషన్‌కు వెళ్లగానే నాన్న మమ్మల్ని బుక్ స్టాల్‌కు తీసుకుపోయేవారు. నాకు, అన్నయ్యకు, తమ్ముడికి ఇష్టమైన కామిక్ బుక్స్ కొనిచ్చేవారు. అలా మా రైలు ప్రయాణం.. చందమామ, విక్రమ్ బేతాళ్, సూపర్ మ్యాన్ సిరీస్, సరిత, ఫెమినా తదితర పత్రికలతో హుషారుగా సాగిపోయేది.

**హిందీ ప్రేమ..**

బెంగళూరులోని కేంద్రీయ విద్యాలయలో చదువుతున్నప్పుడు హిందీ టీచర్ ప్రేమా సింగ్‌తో మంచి అనుబంధం ఉండేది. ఆమె పాఠం చెప్పే విధానం బాగా నచ్చేది. పద్యాలను, శ్లోకాలను చక్కగా విశ్లేషించేవారు. ఆ స్ఫూర్తితో ప్రాచీన కావ్యాలు, ప్రేమ్‌చంద్ నవలలు, కథలు చదివాను. హిందీ భాష, సాహిత్యం మీద అభిమానం పెంచుకున్నాను. ఆ ప్రేమ



కాలేజి రోజుల్లో ఇంకా పెరిగింది. బీఏలో హిందీ లిటరేచర్ తీసుకున్నాను. చాలా మంది హిందీలో పాస్ మార్కులు వస్తే చాలనే ధోరణితో ఉంటారు. దీంతో హిందీ టీచర్‌కు ప్రాధాన్యం తగ్గింది. హైస్కూల్‌లో అయిదేళ్లు చదివినా హిందీలో మాట్లాడలేరు. దీనికి మన విద్యా విధానంలోని లోపాలే కారణం. టీచర్లు ఎంతసేపూ భాషను సాహిత్యంతో జోడించి చెబుతున్నారు. ఇంతకు మించి వాళ్లకు అదనపు మెటీరియల్ దొరకట్లేదు. అందువల్లే పిల్లలకు హిందీ నేర్పలేకపోతున్నారు. విద్యార్థులూ నేర్చుకోలేకపోతున్నారు. అందుకు భిన్నంగా మా తరగతి గదిలో కొన్ని ప్రయోగాలు చేశాను. రోజూ పాఠం అయిపోయాక విద్యార్థులతో హిందీలో మాట్లాడిస్తాను. వచ్చినా రాకున్నా కచ్చితంగా మాట్లాడాలి. అలా అయితేనే భాష వస్తుందని వాళ్లను ప్రోత్సహిస్తాను. 'సాటర్‌డే.. ఫన్‌డే' పేరుతో పిల్లలతో చిన్న చిన్న నాటికలు వాటిలోని సంభాషణలు వాళ్ల భాషా సామర్థ్యాన్ని పెంచుతాయి. విద్యార్థులతో నీతికథలు చెప్పిస్తాను. మధ్యలో ఏవైనా తెలుగు పదాలు వాడితే హిందీ పదాలు గుర్తు చేస్తాను. పుట్టిన రోజున చాక్లెట్లు కాకుండా పిల్లల కథల పుస్తకాలు తెమ్మని చెప్తాను. తరగతి గదిలో ఒక దండెం కట్టి, ఆ పుస్తకాలను వేలాడదీస్తాను. పిల్లలు తమకు ఇష్టమైన పుస్తకాన్ని తీసుకుని చదువుకోవచ్చు. నేను పిల్లలకే కాదు టీచర్లకూ పాఠాలు చెప్పాను. ఎన్‌సీఈఆర్‌టీ నేషనల్ రిసోర్స్ పర్సన్‌గా హిందీ టీచర్లకు వీడియో, ఆడియో ఎడిటింగ్, పవర్‌పాయింట్ ట్కస్లైడ్ ప్రజెంటేషన్, డిజిటల్ కంటెంట్ రూపకల్పన గురించి నేర్పించాను. ఎస్‌సీఈఆర్‌టీకి కూడా హిందీ రీసోర్స్ పర్సన్‌గా ఉన్నాను. టీ శాట్ కోసం 25 హిందీ పాఠాలు (డిజిటల్) రూపొందించాను.

**పిల్లల్లా చదివా..**

మధ్యలో ఆగిపోయిన చదువును కొనసాగిస్తూ.. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఏ (హిందీ), ఎంఫిల్ పూర్తిచేసి 2018లో పీహెచ్‌డీలో చేరాను. ఆ సమయంలో నేను ఓ విద్యార్థిగా మారిపోయాను. కె. శ్యాంసుందర్ గారు నాకు గైడ్. హిందీ బాలసాహిత్యానికి సంబంధించిన తెలంగాణలో ఏ పరిశోధనా జరగలేదు. నాదే మొదటి ప్రయత్నం. నేషనల్ బుక్ ట్రస్ట్ (ఎన్‌బీటీ) ప్రచురించిన హిందీ బాలసాహిత్యం గురించి నేను పరిశోధన చేశాను. ఇందులో ఎన్‌బీటీ హిందీ బాలసాహిత్య వర్గీకరణ, వివిధ దశలను విశ్లేషించడంతోపాటు పిల్లల ఆలోచనల్లో, సృజనాత్మకతలో వచ్చిన మార్పుల్ని కూడా చర్చించాను.

# అక్షర అర్చన!



శిథిల స్థితిలో నిర్మాణాలు.తాగునీరు లేని తరగతి గదులు. విరిగిన బెంచీలు. ముక్కలైపోయిన కుర్చీలు. పిడికెడు మంది విద్యార్థులు. ఇదంతా ఆమె బాధ్యత తీసుకోవడానికి ముందు మాట. అర్చన నోగూరి ప్రధానోపాధ్యాయురాలి హోదాలో కాలుపెట్టగానే పరిస్థితుల్లో మార్పు వచ్చింది. కొద్దికాలంలోనే అత్యుత్తమ పాఠశాల స్థాయికి చేరింది ఆ సర్కారు బడి. ఆ చొరవకు గుర్తింపుగానే ఆమె జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు.'పాఠశాల సమాజానికి దూరంగా ఉండొద్దు. సమాజంలో ఓ భాగం కావాలి. అంతెందుకు? ప్రభుత్వ పాఠశాలల కోసం సర్కారు చాలా చేస్తున్నది. ఉచితంగా పుస్తకాలు ఇస్తున్నది. మధ్యాహ్న భోజనంలో పోషకాహారం అందిస్తున్నది. యూనిఫామ్ సమకూరుస్తున్నది. టీచర్లు కూడా ఎంతోకొంత చేయగలిగితేనే పిల్లలు అన్ని రకాలుగా ఎదుగుతారు'.. ఇప్పుడే కాదు. విద్యార్థి దశ నుంచీ బోధన రంగం మీద నా నిశ్చితాభిప్రాయం ఇది. ఇరవై మూడేండ్ల క్రితం.. నా కల నిజమైంది. ఏరికోరి ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నాను. చాలా పాఠశాలల్లో పనిచేశాను. పదేండ్ల క్రితం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం రెబ్బెన పల్లి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలిగా వచ్చాను.

రెండు వేల జనాభా ఉన్న పెద్ద గ్రామం అది. కానీ, పాఠశాలలో 30 మంది విద్యార్థులే ఉన్నారు. దాదాపు మూతపడే స్థితిలో ఉంది. ఒక బడి తలుపులు మూసుకుంటే.. వందల జీవితాలు చీకటి పాలవుతాయి. ఏ విద్యాలయానికీ ఆ దుస్థితి రాకూడదు. ఎలాగైనా మా పాఠశాలను బతికించుకోవాలని నిర్ణయించుకున్నా. ఇక్కడ ఇంగ్లిష్ మీడియం లేకపోవడంతో చాలామంది తమ పిల్లల్ని ప్రైవేటు పాఠశాలకు పంపేవారు. ఇంటింటికీ తిరిగి కన్నవారితో మాట్లాడాను. టీచర్లు లేరు, తాగునీటి వసతి లేదు, కనీసం ఇంగ్లిష్ మీడియం ఉన్నా పంపేవాళ్లం.. ఇలా రకరకాల కారణాలు చెప్పారు. గ్రామసభ నిర్వహించి అందరి సహకారం కోరాను. సానుకూల స్పందన వచ్చింది. ఆ భరోసాతో బడి సమీపంలోని ఎస్సీ కాలనీలో ప్రతి కుటుంబాన్నీ కలిశాను. ఆర్థిక భారంతో పిల్లలను చదివించలేకపోతున్న తల్లిదండ్రులతో మాట్లాడి 25 మంది పిల్లల్ని చేర్చుకున్నాను.

**పట్టుదలతో మెప్పించి..**

రోజూ అందరికంటే ముందు నేనే బడికి వెళ్లేదాన్ని. లెక్కలు రాని పిల్లలకు లెక్కలు నేర్పేదాన్ని. తెలుగులో వెనుకబడినవారికి చదవడం, రాయడం అలవాటు చేయించాను. ఆ ఏడాది విద్యార్థుల్లో వచ్చిన మార్పును అంతా గమనించారు. దీంతో రెండో ఏడాది 90 మంది పిల్లలు వచ్చారు. ఆ తర్వాత, రాష్ట్ర ప్రభుత్వ చొరవతో మా పాఠశాల పూర్తిస్థాయి ఇంగ్లిష్ మీడియం స్కూల్‌గా మారింది. దీంతో పక్కనున్న ఎల్లారం గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి పాతిక మందిని చేర్పించారు. వాళ్లను చూసి ముత్యంపేట, చింతపల్లి, దండేపల్లి, వెంకటాపూర్ నుంచీ పిల్లలు వచ్చారు. అయితే, విద్యార్థుల సంఖ్య పెరిగాక కూడా తాగునీటి వసతి ఉండేది కాదు. తరగతి గదులూ అంతంతమాత్రమే. సర్పంచ్ చొరవ తీసుకుని.. పాడైపోయిన రెండు గదులను బాగు చేయించారు.

అప్పటి ఎమ్మెల్సీ రూ.1.10 లక్షలతో బోరు వేయించారు. మోటారు పెట్టించారు. ఆ తర్వాత రెబ్బనపల్లికి చెందిన రాజేంద్రప్రసాద్ అనే ప్రవాస పూర్వ విద్యార్థి బెంచీలు, వాటర్ ప్యూరిఫయర్ సమకూర్చారు. ఇవన్నీ చూసి.. హైదరాబాద్ నుంచి ఓ ఫౌండేషన్ డిజిటల్ ఎడ్యుకేషన్ పెట్టండి మేము మద్దతు ఇస్తామని ముందుకొచ్చింది. ఆరు కంప్యూటర్లు అందించింది. వాటితో ఒక ల్యాబ్ ఏర్పాటు చేసుకున్నాం. పిల్లలకు కంప్యూటర్ బేసిక్స్ నేర్పేందుకు ఒక ఇన్‌స్ట్రక్టర్‌ను నియమించి.. నా సొంత డబ్బుతో నెలకు రూ.3 వేల జీతం ఇస్తున్నాను. అలా పిల్లల సంఖ్య 190కి పెరిగింది. విద్యార్థులకు సరిపడా సిబ్బంది లేకపోవడంతో.. దాతల సహకారంతో ఇద్దరు ప్రైవేటు టీచర్లను పెట్టుకున్నాం. అయినా మరో ఇద్దరు అవసరం అయ్యారు. సొంత



నిధులతో వాళ్లనూ నియమించాను. మొత్తం ఆరుగురు టీచర్లు రావడంతో ఒక్కసారిగా అంతా మారిపోయింది. కరాటే ఇన్‌స్ట్రక్టర్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నాం. ఆడపిల్లలకు ఆత్మరక్షణ అవసరమనే ఉద్దేశంతో ప్రత్యేక కరాటే తరగతులు నిర్వహిస్తున్నాం.

**ప్రపంచంతో పరిచయం..**

ప్రతి క్లాస్ రూమ్‌కు ఒక రీడింగ్ కార్నర్ (లైబ్రరీ) ఏర్పాటు చేశాం. అక్కడ 100 నుంచి 150 పుస్తకాలు ఉంటాయి. ఖాళీ సమయంలో వాటిని చదువుకోవచ్చు. చదవగానే సరిపోదు, మరునాడు సమీక్ష రాసుకొని రావాలనే నియమం పెట్టాం. దీనివల్ల వ్యక్తీకరణ మెరుగుపడుతుంది. ఎంతో మెరుగుపడింది కూడా. మా పిల్లలు చిన్నచిన్న కథలు రాస్తున్నారు. వాటన్నిటినీ ఓ పుస్తకంగా తీసుకొచ్చే ఆలోచన ఉంది. విద్యార్థులను తరచూ బయటికి తీసుకు వెళ్తాను. రైతులతో, గొర్రెల కాపరులతో, పంచాయతీ సిబ్బందితో.. ఇలా రకరకాల వ్యక్తులతో మాట్లాడిస్తాను. పర్యావరణ పరిరక్షణపైనా అవగాహన కల్పిస్తున్నా. ఇటీవల మట్టి వినాయకులను తయారు చేసి పంపిణీ చేశారు మా విద్యార్థులు. రెసిడెన్షియల్ స్కూల్‌లో, మాడల్ స్కూల్‌లో గణనీయమైన సీట్లు సాధిస్తున్నారు మా వాళ్లు. ఒకరికి హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశం లభించింది. మా తాత నోగూరి పురుషోత్తం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేశారు. మనసున్న మనిషి. ఎన్నో జీవితాను తీర్చిదిద్దారు. ఆయన స్ఫూర్తితోనే నేను ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నా. ఉద్యోగంలో చేరాక డిగ్రీ, నాలుగు పీజీలు చేశాను. పీహెచ్‌డీ చేస్తున్నాను. ఇటీవల అందుకున్న జాతీయ అవార్డును సమష్టి కృషి ఫలితంగా భావిస్తాను. బడిని బాగు చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

# ఒంటి చేత్తో దేశాలను పాలిస్తున్న మహిళా నాయకులు వీళ్లే..!

తొమ్మిది నెలలలో ఓ బిడ్డకు ప్రాణంపోయగల శక్తి స్త్రీకి ఉంది. కానీ, చట్టసభలలో ఆమె ప్రాతినిధ్యానికి ఉద్దేశించిన బిల్లు మాత్రం మూడు దశాబ్దాలు గడిచినా చట్టరూపం దాల్చలేదు. మొత్తానికి గ్రహణం వీడింది. లోక్‌సభ ఆమోదం పొందింది. అయినా, మహిళ పాలన మనకు కొత్తేం కాదు. తరాలుగా తన నాయకత్వ ప్రతిభను నిరూపించుకుంటూనే ఉన్నదామె. స్వాతంత్ర్యం తర్వాత ఏర్పడిన మొట్టమొదటి క్యాబినెట్‌లో మంత్రిగా కొలువైన అమృత కౌర్ నుంచి ఇప్పటి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వరకు చాలామంది మగువలు దేశానికి ప్రాతినిధ్యంవహించారు. ఇక విశ్వ మహిళలు ఇందిరాగాంధీ, మార్గరెట్ థాచర్, అంగ్‌సాన్ సూకీ, బెనజీర్ భుట్టో తమదైన ముద్రతో అంతర్జాతీయ సమాజాన్ని ప్రభావితం చేశారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళా దేశాధ్యక్షులను కూడా తలుచుకుని తీరాలి. %పాకిస్తాన్ నుంచి విడివడిన దేశం. ఛాందసం ఒకవైపు, మిలటరీ ప్రాబల్యం మరోవైపు.. అధికార పీఠం పీకనొక్కే ప్రయత్నం చేస్తున్న సందర్భం. ఈ సవాళ్లను తట్టుకుంటూనే 15 ఏళ్లుగా బంగ్లాదేశ్‌ను పాలిస్తున్న షేక్ హసీనాను తల్చుకుంటే చాలు, మహిళల నాయకత్వ సామర్థ్యం పట్ల మన అనుమానాలన్నీ పటాపంచలైపోతాయి. మిలటరీ తిరుగుబాటులో బంగ్లాదేశ్ జాతిపితగా భావించే తండ్రి ముజిబుర్ రెహమాన్‌ను, తల్లిని, కొడుకును, ముగ్గురు సోదరులను కోల్పోయింది. అయినా నిబ్బరంగా రాజకీయాల్లోకి దిగి, తండ్రి వారసత్వాన్ని చాటుకున్నది. తిరుగుబాట్లను తట్టుకుని తిరుగులేని నాయకురాలిగా నిలిచింది. ఆమెకు దీటుగా నిలిచింది కూడా మరో మహిళే.. ఖలీదా జియా! సమర్థ ప్రధానిగా దేశాన్ని గాడిన పెడుతున్నారు హసీనా.

**తాయ్ ఇంగ్ వెన్**

తైవాన్.. ఒక అతిచిన్న దేశం. ప్రచ్ఛన్న యుద్ధంలో, ప్రపంచశక్తుల అహంకారంతో నలిగిపోయిన ప్రాంతం. అయినా ఆ సంక్షోభాల మధ్య నిలదొక్కుకోవడమే కాకుండా ధనిక దేశంగా మారింది. ఈ మార్పును విశ్లేషకులు 'తైవాన్ మిరకిల్' గా పేర్కొంటారు. పక్కనే ఉన్న చైనా ఎప్పుడెప్పుడు తైవాన్‌ను ఆక్రమిద్దామా అని ఎదురుచూస్తూ ఉంటుంది. ఓ పసికూన ప్రపంచశక్తిని ఎదుర్కొని నిలబడి, ముందుకు సాగడం వెనుక ఆ దేశాధ్యక్షురాలు తాయ్ ఇంగ్ వెన్ ఉన్నారు. ఆమె తండ్రి ఓ ఆటో షాప్ యజమాని. తొమ్మిది మంది పిల్లల మధ్య సాధారణ జీవితం గడిపింది. అంచెలంచెలుగా ఎదుగుతూ, ఈ స్థాయికి చేరుకున్నది. దేశ అభివృద్ధిని వేగవంతం చేస్తూ, చైనా కవ్వింపులను నేర్పుగా ఎదుర్కొంటూ, అంతర్జాతీయ సమాజంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ%ౌా% ప్రపంచంలోని ప్రతిభావంతులైన నాయకుల జాబితాలో చోటు సంపాదించుకున్నది. వారసత్వంతోనే మహిళలు రాజకీయాల్లో విజయం సాధిస్తారనే అపోహను పటాపంచలు చేసింది.

**ఎలిజబెత్ బోన్**

ప్రపంచ యుద్ధం తర్వాత ఫ్రాన్స్ కనీవినీ ఎరుగని సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. కొవిడ్ దెబ్బకైతే, నిలదొక్కుకోలేకపోయింది. ఈ విలాసదేశాన్ని ఇప్పుడు పేదరికం, నిరుద్యోగం అవహించాయి. ఈ నేపథ్యంలో దేశ ప్రధాని పదవిని చేపట్టిన ఎలిజబెత్ మీదే అందరి ఆశలూ! ఎలిజబెత్‌కు పదకొండేండ్లు ఉన్నప్పుడు.. ఆమె తండ్రి ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ప్రభుత్వ సంరక్షణలో పెరిగింది ఎలిజబెత్. బాగా చదువుకుని ప్రభుత్వ అధికారిగా పాలనకు దగ్గరైంది.

ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఐదేళ్లలోనే ప్రధాని పదవి చేపట్టింది. పరిపాలన దక్షతతో.. దేశపరిస్థితులను చక్కదిద్దుతూనే, మైనారిటీ ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్నది. మహిళా నాయకులు ఆర్థిక, రాజకీయ సంక్షోభాల్ని నిలువరించలేరనేవాదనను కొట్టిపారేస్తున్నది ఎలిజబెత్.

**జార్జియా మెలోని**

2022లో ఫోర్బ్స్ పత్రిక 'ప్రపంచంలోనే అత్యంత శక్తివంతులైన మహిళలు' పేరుతో ఓ జాబితాను విడుదల చేసింది. అందులో తొలి పది స్థానాల్లో చోటు దక్కించుకున్న ఏకైక ప్రధాని జార్జియా మెలోని. ఇటలీ నేత. మహిళలు రాజకీయాల్లోకి అనుకోకుండా వస్తారే కానీ, ఆ రంగాన్ని ఉద్దేశపూర్వకంగా ఎంచుకోరు అనే అభిప్రాయాన్ని కొట్టిపారేసే కెరీర్ తనది. కౌమారం నుంచే ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొంటున్నది. 2022లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. 'ఎవరిని నేతగా ఎంచుకోవాలి?' అనే విషయం మీద రోజుల తరబడి తర్జనభర్జన కొనసాగింది. దాన్ని దాటుకుని ప్రధాని పీఠాన్ని అందుకున్నది జార్జియా. కొవిడ్, అక్రమ వలసలు, డ్రగ్స్ లాంటి సమస్యల పట్ల కఠినమైన వైఖరి ప్రదర్శించింది. భారత్ సహా ఎన్నో దేశాలతో మంచి సంబంధాలు కొనసాగించింది. ఇటలీ తొలి మహిళా ప్రధాని కూడా జార్జియానే!

**ఆనా బ్రన్‌బిక్**

ఓ చిన్న దేశం. ప్రపంచ రాజకీయాలను ఎదుర్కొని ముందుకు సాగడమే కష్టం. అందులోనూ చుట్టూ ఎన్నో వివాదాలు. ఇదీ సెర్బియా పరిస్థితి. వేల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ దేశం తన సరిహద్దుల్లోని కొసావా, బోస్నియా సమస్యలతో నలిగిపోతున్నది. వాటికి తోడు అటు అమెరికా, ఇటు రష్యా.. ఈ రెండూ కూడా సెర్బియా తమకే మద్దతు ఇవ్వాలని ఆశిస్తుంటాయి. ఇక కొవిడ్ ఓ కొత్త తలపోటు. ఈ నేపథ్యంలో తొలి మహిళా ప్రధానిగా గెలిచారు ఆనా.



అంతేకాదు! స్వలింగ సంపర్కురాలిగా ప్రకటించుకొన్న అతికొద్ది మంది నాయకులలో తనూ ఒకరు. 2017లో పదవిని చేపట్టిన ఆనా ఎన్నో సంక్షోభాల నుంచి దేశాన్ని గట్టెక్కించారు. పార్టీ చేతిలో కీలుబొమ్మ అని ఎగతాళి చేసినా.. వ్యక్తిగతంగా, పాలనాపరంగా లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నారు.

**సాహ్లె వర్క్ జూడ్**

ఆఫ్రికా.. ఆదిమ మానవుడి పుట్టిల్లు అని చెబుతారు. కానీ ఆధునిక ప్రపంచంలో నిలదొక్కుకోలేకపోయింది. అణచివేత, బానిసత్వంతో చీకటి ఖండంగా మారింది. పేదరికం, నిరక్షరాస్యత లాంటి సమస్యలు ఎలాగూ ఉన్నాయి. వాటికి తోడు అనేక అంతర్గత అలజడులు ఆఫ్రికా దేశాలను అతలాకుతలం చేస్తున్నాయి. అలాంటి ఓ గడ్డ.. ఇథియోపియా. ఆ దేశ అధ్యక్షురాలు వర్క్ జూడ్. 35 ఏళ్ల క్రితం రాయబారిగా మొదలైన ఆమె రాజకీయ ప్రయాణం, 2018లో ఆ దేశ తొలి మహిళా అధ్యక్షురాలి స్థాయికి చేరుకుంది. నిర్ణయాల విషయంలో ఎంత కఠినంగా ఉంటుందో, మానవతలో అంత ఉదారంగా వ్యవహరిస్తుందని సాహ్లెకు పేరు. వేల మంది ఖైదీలకు క్షమాభిక్ష పెట్టడమే ఇందుకు ఉదాహరణ. 'మహిళల గురించి నేను మరీ ఎక్కువగా మాట్లాడుతున్నా అనుకుంటున్నారేమో ఇది ఆరంభం మాత్రమే' అంటూ తన ఆశయాన్ని స్పష్టం చేస్తారు వర్క్ జూడ్.

**ఆరంభమే..**

.. వీళ్లు మాత్రమే కాదు. ఐస్‌లాండ్, డెన్మార్క్, జార్జియా, స్లొవేకియా, గ్రీస్, టాంజానియా, హంగెరీ లాంటి దేశాలకూ మహిళలే సారథ్యం వహిస్తున్నారు. పాలనలో ఎవరికీ తీసిపోమని నిరూపిస్తున్నారు. పౌరులను కన్నబిడ్డల్లా తీర్చిదిద్దగలమని, దేశాన్ని ఇంటిలా చక్కదిద్దగలమని చేతల్లో చాటుతున్నారు ఈ నారీ నేతలు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఈ నమ్మకానికి కొనసాగింపు.

# భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!

విదేశీ పంటలను కూడా భారతదేశంలో రైతులు విస్తారంగా సాగుచేస్తున్నారు. లాభాలు వచ్చే ఏపంటైనా సరే రైతులు తమకున్న కమతంలోనే సాగు చేస్తు దిగుబడులను పొందుతు మార్కెట్ లో లాభాలను చవిచూస్తున్నారు. ఇండోనేషియా, సింగపూర్ దేశాలకే పరిమితమైన చెకుర్మనీస్, ప్రస్తుతం భారత్‌లో కూడా సాగు చేస్తున్నారు.

దీన్ని శాశ్వత ఆకు కూరగా పిలుస్తారు. ఇది అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడినిస్తుంది. దీనిలో అనేక పోషకాలు ఉండటంతో ఔషధాల తయారీతో కూడా దీనిని వాడుతున్నారు. ఈపంటను కేరళలలో పెంచుతున్నారు. దీనిని పెరటి మొక్కగా కూడా పెంచుతారు. కంటి సమస్యల నివారణకు, జ్వరం తగ్గడానికి దీనిని ఎక్కువగా వాడుతారు.

**ఒక్కో మొక్క రూ.25**

చెకుర్మనీస్ మొక్క విదేశాలలో బాగా విస్తరించింది. అంతేకాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని దేశ విదేశాలకు ఈమొక్క బాగా పాకింది. దీనిలో విటమిన్ %ఖ% ఎక్కువగా ఉంటటం వల్లన ఇది కంటి సమస్యలను నివారిస్తోంది. దీని ఆకులతో పశువుల మేతగాను, కోళ్లకు మేతగాను దీనిని వాడుతున్నారు. అంతేకాకుండా సలాడ్, సూప్ గా వాడుతున్నారు. చెకుర్మనీష్ మొక్క అన్ని రకాల నేలల్లో పెరుగుతుంది. ఇది కొంతవరకు నీడను తట్టుకోగలదు. కాండం కటింగ్ ద్వారా మరియు తాజా విత్తనాల ద్వారా కూడా వేస్తారు.



**వ్యవసాయంలో రక్షక పంటల ప్రాముఖ్యత.!**

ఈమొక్కలు వెంకటరామన్నగూడెం, హార్టీకల్చర్ రీసెర్చ్ స్టేషన్, డా. వై.యస్.ఆర్. హార్టీకల్చర్ యూనివర్సిటీలో అందుబాటులో ఉన్నాయి. ఒక్కో మొక్కను రూ. 25/-కు విక్రయిస్తున్నారు. వరుస నుండి వరస దూరం 30 సెం.మీ. మరియు మొక్క నుండి మొక్క మధ్య దూరం 10-15 సెం.మీ ఉండాలి. ఒక మొక్కకు వార్షిక దిగుబడి 3 కిలోల ఆకులు మరియు హెక్టారుకు 30 టన్నుల ఆకులను సంవత్సరంలో పండించవచ్చు.

# వానాకాలంలో పశువుల్లో తర్వగా వచ్చే వ్యాధులు.!



పశువులకు సోకే వ్యాధుల్లో గొంతు వాపు ప్రమాదకరమైనది. ఈవ్యాధిని గురక వ్యాధి అని కూడా పిలుస్తారు. వర్షాకాలంలో పశువులకు సూక్ష్మజీవుల వలన సంక్రమిస్తుంది. ఇది పశువుల్లో తొలకరి వర్షాలు పడినప్పుడు కలుషితమైన నీరు మేత ద్వారా రోగనిరోధక శక్తి తగ్గి వ్యాధులు వ్యాధి బారిన పడతాయి. వర్షాకాలంలో వ్యాధి ఎక్కువగా దున్నలు గేదెలలో వస్తోంది. నీరసంగా ఉన్న పశువులకు వ్యాధి త్వరగా సోకుతోంది. పల్లపు ప్రాంతాలలో వర్షపు నీరు నిలిచే ప్రాంతాలలో ఈవ్యాధి ఎక్కువగా వస్తుంది. ఇది అంటువ్యాధి ఇతర పశువులకు సోకుతుంది. ఈవ్యాధి పాడిపశులకు సోకితే రైతు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఈవ్యాధి పాశ్చరెల్లా ముల్లోసిడా అనే సూక్షజీవి వల్లన వస్తుంది. ఈ సూక్ష్మజీవి ప్రధానంగా ఉష్ణ దేశాల్లో వ్యాపించి ఉంటుంది.

**పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా వ్యాధి**

రాష్ట్రంలో ఈసూక్ష్మజీ వ్యాప్తి చెందినందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున తగు జాగ్రత్తగా వ్యవహరించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రాంతాలలో పాడి గేదెలు ఆవులు వ్యాధి బారిపడినట్లు చెప్తున్నారు. ఎనిమిది నెలల నుంచి రెండేళ్లలోపు ఉన్న పశువులకు వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గొంతు వాపు వ్యాధి బారిన పశువులను మిగతా పశువులతో కలిపి ఉంచితే వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఒకే పాకలో ఉంచకుండా వాటిని వేరు చేయాలి. వ్యాధి సోకిన పశువు తిన్న గడ్డిని ఆర్యోగ్యకరమైన పశువు తిన్నడం వల్లన ఈవ్యాధి సోకే ఆవకాశం ఉంటుంది. వ్యాధి సోకిన పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికి పశువులను రవాణా చేసినప్పుడు వ్యాధి సోకుతుంది.

**భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!**

**ప్రతి ఏటా టీకాలు వేయించాలి..**

వ్యాధికారక సూక్ష్మజీవులు పశువుల శరీరంలోనికి ప్రవేశించిన రెండు నుంచి ఐదు రోజుల్లోపు వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. జర్వం తీవ్రత 14 డిగ్రీల వరకు ఉంటుంది. చర్మం వదులుగా ఉన్న చోట ద్రవం చేరి గొంతు బాగా ఉబ్బి ఉంటుంది. చేతితో గట్టిగా ఒత్తితే గుంట మాదిరిగా ఏర్పడుతోంది. కళ్ళ నుంచి నీరు ముక్కు నుంచి ద్రవం కారుతోంది. పశువులకు శ్వాస తీసుకోవడం కష్టం అవుతుంది. ముక్కు నుంచి రసపూరితమైన ద్రవాలు కారుతూ ఉంటాయి. ఊపిరితిత్తులు శ్వాస వాహికలో పుండ్లు ఏర్పడి చీము చేరుతోంది. విపరీతంగా దగ్గు వస్తోంది. పశువు ఆయాస పడుతూ శ్వాస పిలుస్తోంది. శ్వాస మరీ కష్టమై నాలుక బయటకు తీస్తోంది. ఒక్కోసారి వ్యాధి సోకిన పశువు లక్షణాలు 24 గంటల్లోపు మృత్యువాత పడే అవకాశం ఉంటుంది. ప్రయోగశాలలో రక్త పరీక్ష చేయించి బైపోలర్ గ్రామ్ నెగిటివ్ బ్యాక్టీరియాని గుర్తించడం వలన వ్యాధిని నిర్ధారిస్తారు. పశువు చనిపోయిన తర్వాత శవపరీక్ష చేసి కూడా వ్యాధిని నిర్ధారించవచ్చు. వర్షాకాలం ముందు జూన్, జూలైలో పశుసంవర్ధక శాఖ ప్రభుత్వం వారు ఉచితంగా అందించే వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. ఆతర్వాత ప్రతి ఏటా వ్యాధి నివారణ కోసం టీకాలు వేస్తూ ఉండాలి.

# వేరుశనగ కాయలను నిల్వఉంచేటప్పుడు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు.!



భారతదేశంలో పండించే ముఖ్యమైన నూనగింజల్లో వేరుశనగ ప్రధానమైనది. ప్రస్తుతం అనేక ప్రాంతాలలో వేరుశనగ కోతలు ప్రారంభమైనాయి. కొన్నిచోట్ల వేరుశనగ కోతలు పూర్తయ్యాయి. కోతలు పూర్తయిన తర్వాత సరైన జాగ్రత్తలు పాటిస్తేనే ఈవిత్తనాన్ని రాబోయే ఖరీఫ్ లో విత్తనం కోసం వాడుకోవచ్చు. లేదంటే విత్తనం పుచ్చు పట్టి పనికి రాకుండా పోతుంది.

ఈబాధల నుండి విముక్తి పొందాలంటే రైతులు వేరుశనగ కోతలు మొదలుకొని నిల్వ చేసేంతవరకు తగు జాగ్రత్తలు పాటించాలి. వేరుశెనగను 70- 80% మొక్కల ఆకులు, కొమ్మలు, పసుపు వర్ణంగా మారి, కాయ డొల్ల లోపలి భాగం నిలువుగా మారినప్పుడు కోయాలి. కోత సమయంలో నేలలో తగినంత తేమ ఉండాలి.

**కోత తర్వాత జాగ్రత్తలు**

కోసిన పంటను తగిన తేమ వచ్చేవరకు మొక్కనుండి కాయలు వేరు చేయుటకు ముందు ఎండబెట్టాలి. ఇది రెండు విధాలుగా చేయవచ్చు, కాయలు పైభాగానికి వచ్చినట్లు వేరుశనగ మొక్కలను చిన్న చిన్న కుప్పలుగా వేయాలి.

లేదా మొక్కలను కర్రలకు కట్టి కాయలు పక్కకు వచ్చేటట్లు చేసి ఎండబెట్టవచ్చు. కాయలలో ఎక్కువ తేమశాతం ఉండే ఎండలో ఆరబెట్టకుండా తేమని 7-8 శాతానికి తీసుకురావాలి. ఇందుకుగాను వేడి గాలిని వదిలి పరికరాన్ని ఉపయోగించడం వలన కాయలను ఎక్కువ ఎండలో ఎండబెట్టుకోకుండానే తేమను తగు శాతానికి తీసుకురావచ్చును. కాయలను కదిలిస్తే ఘళ్ళుమని శబ్దం వచ్చినప్పుడు కాయలు బాగా ఎండినట్లు అర్థం.

**వేరుశనగలో రసం పీల్చు పురుగుల సమగ్ర యాజమాన్యం.!**

కాయలు పూర్తిగా ఎండక ముందే వర్షం వస్తే, వర్షం ఆగిన తర్వాత కాయలు మరల ఎండబెట్టాలి. లేదంటే శిలింద్రం త్వరగా ఆశిస్తోంది. రబీ కాలంలో పీకేటప్పుడు వాతావరణ ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే ఎక్కువగా ఉంటుంది.

అలాంటప్పుడు కాయలను నేరుగా ఎండలో ఆరబెట్టకూడదు. నీడలో అరబెట్టాలి. ఎండబెట్టేటప్పుడు వేరే రకాల కాయలు కలవకుండా చూసుకోవాలి. విత్తనం కోసం ముదిరిన కాయలను నిల్వ చేసుకోవాలి.

**గాలి వెలుతురు బాగా ఉండాలి.**

కాయలను నిల్వ చేయడానికి శుభ్రమైన లోపల పాలిథీన్ లైనింగ్ ఉన్న గోనెసంచులను వాడాలి. కాయలను నింపిన సంచులను గాలి వెలుతురు బాగా ఉన్న గదిలో ఉంచాలి. బస్తాలను నేరుగా నేలపై పెట్టుకుండా ఒక అడుగు ఎత్తు చెక్క బల్లను పరిచి వాటి మీద మూటలను ఒకదానిపై ఒకటి పది బస్తాలు చొప్పున ఒక వరుసలో ఉంచాలి. కాయలు ఎక్కువ కాలం మొలకెత్తే శక్తిని కోల్పోకుండా ఉండాలంటే నిల్వ చేసే ఉష్ణోగ్రత తక్కువ ఉండాలి కాయలను నెలకొకసారి పరిశీలించి పురుగు ఉధృతిని బట్టి క్రిమిసంహారక మందులను కొట్టాలి.

# ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యం కూడా.!

ఏ పంట వేసిన కేవలం జీవనోపాధి కోసం మాత్రమే, ఏ ఆహారం తీసుకున్నా ఆరోగ్యం కోసం మాత్రమే. ఆరోగ్యమే ఆనందం. ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యానికి పునాది మాత్రం రసాయన రహిత సేంద్రియ పంటలే. హరిత విప్లవం నుంచి నేటి వరకు ప్రపంచాన్ని పట్టి పీడించే రసాయన పద్ధతులపై క్రమంగా విముఖత పెరుగుతుంది. ప్రపంచమంతా నేడు సేంద్రియ జపం చేస్తోంది. సకల అనర్థాలకు మూలమైన రసాయన ఎరువులు, పురుగుమందులకు దూరంగా ఉంటూ ప్రకృతి పర్యావరణ విధానాలకు ఆదరణ చూపుతున్నారు. రసాయనక సాగులో ఉన్న లోపాలను గుర్తించి ప్రకృతి బాట పట్టిన రైతులు ఎందరెందరో. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఆరోగ్య సంక్షోభం, అనార్యోగం. కాలుష్యం అనేది నాణ్యమైన ఆహార ఉత్పత్తుల కొరత వంటి అంశాలు ఎంతో మందిని ప్రకృతి వ్యవసాయం వైపు నడిపిస్తున్నాయి.

**ఆరోగ్యమే మహాభాగ్యం**

జనాభా వేగంగా పెరుగుతుంది. జనాభా ఆహార అవసరాలు తీర్చేందుకు పెద్ద ఎత్తున ఆహార పంటల సాగు చేస్తున్నారు. అయినా ఒక్కసారి వరదలు, కరువు, చీడపీడల వల్ల పంట నష్టం తప్పడం లేదు. ఇలాంటి సమయంలో కూరగాయలు, ధాన్యం ధరలు పెరిగిపోయి జనం గగ్గోలు పెడుతున్నారు. అనారోగ్యాలకి కారణమయ్యే మందుల పంటలు వద్దనుకునే వారికి పరిష్కారం మిద్దె తోట. ఇది ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యానికి వరం కూడా. ఒకప్పుడు చిరు దివ్వెగా మొదలైన మిద్దెతోట నేడు కాంతి పుంజమై ప్రకాశిస్తోంది. నగరవాసులు అంతా ఒకర్ని చూసి మరొకరు స్ఫూర్తి పొంది మిద్దె తోటలను విస్తరింప చేస్తున్నారు.తోట పని మాకు చేత కాదు, మావల్ల కాదన్న వారు కూడా మేము సైతం అంటూ ముందుకు వస్తున్నారు. నేడు ప్రతి నగరంలో డాబా సేద్య దారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. సొంతింటి పంటకు మించిన మాధుర్య వంట లేదంటే పంటలు పండిస్తున్నారు. ఇంటికి కావాల్సిన పండ్లు కూడా పండిస్తూ ఇంటి పంట రుచులు ఆస్వాదిస్తున్నారు. ఒకప్పుడు గ్రామాల్లో వేసే మిద్దె తోటలు ఇప్పుడు పట్టణాలకు కూడా పాకాయి. ఉన్న కొద్దిపాటి స్థలంలోనే ఆకుకూరలు, పండ్లతోటలు వేస్తూ లాభాలు పొందడమే కాకుండా ఆరోగ్యాన్ని పొందుతున్నారు.

**డాబాలపై సేంద్రియ సాగు**

కూరగాయలు కొనడానికి అయ్యే ఖర్చులు తగ్గించుకోవడం, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెరటి తోటల పెంపకమే మార్గం. పట్టణ ప్రాంతాలలో పోషక పదార్థాల నిచ్చే కూరగాయలను పెంచి అందరికి ఆదర్శం అవుతున్నారు. పెరుగుతున్న జనాభాను, పోషకాహార లోపాన్ని, కూరగాయల ధరలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన తాజా కూరగాయల్ని, ఆకుకూరల్ని, పండ్లను అందుబాటులోకి తెచ్చేందుకు ఇంటి దివ్యవరం. పెరటి తోటల పెంపకం%రా% డాబా పైన సేంద్రీయ పద్ధతిలో కూరగాయలను పండించుకొని తాజా ఆహారాన్ని కొంతవరకు పొందవచ్చు.

గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లోని డాబాలపై సేంద్రియ సాగు



ద్వారా టి అవసరాలకు సరిపడే కూరగాయలు పండించుకోవచ్చు. అంతే కాదు ఖాళీ స్థలం ఎక్కువగా ఉంటే లక్షల్లో ఆర్జించవచ్చు. టెర్రస్ గార్డెన్ గురించి చాలా మందికి తెలుసు. కానీ భవనాలపై చిన్న చిన్నగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇంటిల్లిపాదికీ కావాల్సిన కూరగాయలు పండ్లు పండించుకోవచ్చు. ఎలాంటి పురుగు మందులు, రసాయనాలతో పనిలేకుండా సేంద్రియ పద్ధతిలో ఆరోగ్యకరమైన ఉత్పత్తులను తీయవచ్చు. కేవలం వ్యవసాయ పొలాల్లోనే కాదు, ఖాళీ జాగాలో, ఇంటి పైకప్పు పైన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు సాగు ద్వారా ధరలను కూడా నియంత్రించవచ్చని వ్యవసాయ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఇంటి పైకప్పుపై కనీసం వంద చదరపు అడుగుల స్థలంలో కూడా ఏటా 300 కిలోల కూరగాయల దిగుబడి తీయవచ్చని పరిశోధనల ద్వారా తేలింది.

**వ్యవసాయ భూములపై ఒత్తిడి తగ్గించాలి**

పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలను తీర్చేందుకు సాగు భూములపై ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో భూములు సారాన్ని కోల్పోతున్నాయి. మరోవైపు పట్టణాలు వేగంగా విస్తరించడంతో సాగు భూమి తగ్గిపోతుంది. వీటికి తోడు ఎల్ నినో, లానినో ప్రభావంతో వరదలు, కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. వీటిని అధిగమించి ఆహార అవసరాలు తీర్చుకోవాలంటే పెరటి సేద్యం, మిద్దె సేద్యం తప్పనిసరి, పట్టణాల్లో, గ్రామాల్లో ఏ కొద్ది ఖాళీ స్థలం ఉన్న అందులో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు సాగు చేసుకోవాలి.

ఖాళీ స్థలాలు అందుబాటులో లేకుంటే ఇంటి పై కప్పులపై కూరగాయల సాగు చేపట్టవచ్చు. విశ్రాంత ఉద్యోగులు, గృహిణులే కాదు, వారాంతంలో ఉద్యోగులు గార్డెన్ లో పని చేయడం ద్వారా ఆరోగ్యంతోపాటు, ఇంటికి కావాల్సిన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు పండించుకోవచ్చు. ఎక్కువ ఖాళీ స్థలం, ఇంటి పై కప్పు అందుబాటులో ఉంటే నెలకు కనీసం రూ.10 వేల నుంచి లక్షల్లో ఆర్జించవచ్చు.

**పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు**

పట్టణాల్లో నివసించే వారికి గ్రామాల్లో లాగా అంతగా ఖాళీ స్థలం ఉండదు. అయితే ఉన్న స్థలంలోనే పెరటి తోటల పెంపకాన్ని చేపట్టవచ్చు. దీనివల్ల ఆహ్లాదకరమైన వాతావరణం తో పాటు, రసాయనాల ప్రభావం లేని కూరగాయలను పొందవచ్చు. పరిసరాల ప్రాంతాల్లో ఉన్నటువంటి ఖాళీ స్థలాల్లో పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు చేస్తున్నారు. కూరగాయల పెంపకం పై బడి పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు పిల్లలు మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే కూరగాయలను పండించవచ్చు.

**ఏడాది పొడవునా కల్తీ లేని కూరగాయలను తినవచ్చు.**

రోజురోజుకు కూరగాయల రేట్లు పెరుగుతున్న నేపథ్యంలో పెరటి తోట సాగు విధానం అందరికీ అనుకూలంగా ఉంటుంది.. పెరటి తోటల పెంపకంలో ఎట్టి పరిస్థితిలోనూ విషపూరితమైన రసాయన మందులు వాడరాదు. పెంపకంలో చిన్న చిన్న పద్ధతులు పాటించడం ద్వారా మంచి దిగుబడి తో పాటు నాణ్యమైన కూరగాయలను పొందవచ్చు.పెరటి తోటల పెంపకం వలన ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఏడాది పొడవునా కూరగాయలు పొందవచ్చు.కల్తీ లేని కూరగాయలను ఇంట్లోనే తక్కువ ఖర్చుతో పొందవచ్చు. అధిక పోషక విలువలు కలిగిన తాజా కూరగాయలు లభిస్తాయి..కుటుంబ సభ్యులకు, చిన్న పిల్లలకు మొక్కల పై ఆరోగ్యం పైన పోషక విలువలు కలిగిన ఆహార నియమాలపై అవగాహన పెంచవచ్చు. పెరటి మొక్కల పెంపకం వలన మానసిక ఉల్లాసమే కాక, శారీరక వ్యాయామానికి కూడా ఉపయోగపడుతుంది.

**అసలు ఏం చేయాలి**

సాగుచేసే పెరటి తోటల విషయంలో చాలా శ్రద్ధ తీసుకోవాలి. ముందుగా పశువుల ఎరువు వేసి నేలను చదును చేయాలి. తర్వాత పాదులు తీసుకుని విత్తనాలను సరైన దూరంలో విత్తుకోవాలి. విత్తిన వెంటనే తేలికపాటి నీటి తడులు ఇవ్వాలి. ఐదారు రోజులకు ఒకసారి నీటి తడులు ఇవ్వాలి. వేడి వాతావరణం లేకుండా చూసుకోవాలి. ఎప్పటి కప్పుడు కలుపు సమస్య లేకుండా ఎండ, సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. తోటలకు నీటి వసతి దగ్గర ఉండే విధంగా చూసుకోవాలి. విత్తనాలు విత్తేటప్పుడు సరైన దూరం పాటించాలి.టమాటా మొక్కలు నాటిన వెంటనే కర్రలతో లేదా స్టేకింగ్‌తో ఊతం ఏర్పాటు చేయాలి. జాతి కూరగాయలైన కాకర, బీర, సొర వంటి వాటికి పందిర్లు పాకించాలి. ఇంటి పైకప్పుపై నేరుగా మట్టి పోసి సాగు చేయడం సాధ్యం కాదు. అందుకే కుండీలు ఏర్పాటు చేసుకోవాలి. లేదా పాలిథిన్ షీట్ కవర్ వేసుకుని చిన్ని చిన్న గదులు తయారు చేసుకోవాలి. వర్షపు నీరు, మొక్కలకు పోసిన నీడి తడి ఇంటి పైకప్పుకు చేరకుండా జాగ్రత్తలు పాటించాలి. ఇంకా కొంచెం పెట్టుబడి పెట్టగలిగితే షేడ్ నెట్, పాలీహౌస్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇలాంటి ఏర్పాట్లు చేసుకుంటే ఏడాదంతా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు దిగుబడి తీయవచ్చు. మీ ఇంటి అవసరాలకే కాదు. మీ కాలనీ లోని అందరి అవసరాలు తీర్చవచ్చు. డబ్బు కూడా సంపాదించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో టెర్రస్ గార్డెన్ చేసే వారికి రాయితీపై పరికరాలు కూడా అందజేస్తున్నారు.